




తెలుగు దినపత్రిక

# వార్త నిర్భయం

సామాన్యుని చేతిలో సామాజిక అస్త్రం!

www.vaarhtanirbhayam.com

ఎడిటర్ కాడేపాగు అశోక్

ఆంధ్రప్రదేశ్ & తెలంగాణ





తెలంగాణ - ఆంధ్ర ప్రదేశ్ సంపుటి : 01 సంచిక : 108 చీఫ్ ఎడిటర్: కాడేపాగు అశోక్ పేజిలు : 04, వెల రూ. 4రూ/ ఆదివారం- 15 - మార్చి - 2026

Published From Kurnool : Circulated at 'Kurnool Srikakulam,VishakaPatanam,Vijayanagaram, East Godavari, West Godavari, Krishna, Guntur, Prakasam, Nellore, Chittoor,, Kadapa, Anantapuram,


## కూటమితో పొత్తు పెట్టుకునే ప్రసక్తే లేదు



- ఎన్ డీఏతో పొత్తుపై స్పష్టత ఇచ్చిన టీవీకే
- కూటమితో పొత్తు పెట్టుకునే ప్రసక్తే లేదన్న స్పష్టం
- పొత్తుపై జరుగుతున్న చర్చంతా హోగానాలేనంటూ కొట్టిపారేసిన పార్టీ

ఢిల్లీ : తమిళనాడు అసెంబ్లీ ఎన్నికల షెడ్యూల్ త్వరలో ప్రకటించే అవకాశం ఉన్న నేపథ్యంలో

## మమత సర్కార్ కు కౌంట్ డౌన్ ప్రారంభమైంది

# బంగాల్ లో 'మార్పు అనే తుపానును' ఎవరూ ఆపలేరు

### ఎన్నికల వేళ బంగాల్ లో రూ.18,680 కోట్లతో కనెక్టివిటీ ప్రాజెక్టులు ప్రారంభించిన ప్రధాని మోదీ



ఢిల్లీ : అక్రమ చొరబాటుదారులను రక్షించేందుకే తృణమూల్ కాంగ్రెస్ ఎస్ఐఆర్ (స్టేట్ ఐడెంటిటీ రిజిస్టర్ )ప్రక్రియను వ్యతిరేకిస్తోందని ప్రధాని నరేంద్ర మోదీ ఆరోపించారు. తన ఓటు బ్యాంకు రాజకీయాల కోసమే మమతా బెనర్జీ సర్కార్ ఇలా చేస్తోందని విమర్శించారు. రాష్ట్రంలో టీఎంసీ పాలనలో అదుపులేని అక్రమ వలసల వల్ల అనేక ప్రాంతాల్లో హిందువులు మైనారిటీలుగా మారిపోయారని పేర్కొన్నారు. కోల్ కతాలోని బ్రిగేడ్ పరేడ్ గ్రౌండ్ లో జరిగిన భారీ బహిరంగ సభలో మాట్లాడిన మోదీ, టీఎంసీపై విమర్శల వర్షం కురిపించారు. మరోవైపు, మమతా బెనర్జీ నేతృత్వంలోని టీఎంసీ ప్రభుత్వం రాజకీయ ప్రయోజనాల కోసం హిందూ శరణార్థులకు పౌరసత్వం కల్పించడాన్ని అడ్డుకుంటోందని మోదీ ఆరోపించారు. హిందూ శరణార్థులు తమకు ఓటు వేయరనే కారణంతోనే తృణమూల్ కాంగ్రెస్ ఇలా చేస్తోందని అన్నారు. ఎన్నికల కమిషన్ లాంటి రాజ్యాంగబద్ధమైన సంస్థలపై టీఎంసీ దాడులకు దిగడం సిగ్గుచేయని మోదీ వ్యాఖ్యానించారు. ప్రభుత్వ, రాజ్యాంగ సంస్థలను నిర్వీర్యం చేస్తోన్న, బంగాల్ కు 'మహా జంగిల్ రాజ్' పాలనను తీసుకొచ్చిన మమతా సర్కార్ కు కౌంట్ డౌన్ ప్రారంభమైందని అన్నారు. నిరంకుశ టీఎంసీ ప్రభుత్వం ఎంత ప్రయత్నించినా, 'మార్పు అనే తుపాను'ను ఆపలేదని పేర్కొన్నారు. బ్రిగేడ్ పరేడ్ గ్రౌండ్ లోని భారీ జనసమూహమే ఇందుకు నిదర్శనమన్నారు. బంగాల్ లో మళ్లీ చట్టబద్ధమైన పాలన వస్తుందని, అప్పుడు దురాగతాలకు పాల్పడిన టీఎంసీ నాయకులను వదిలిపెట్టబోమని హెచ్చరించారు.

### ఎన్నికల వేళ ఘాటు విమర్శలు

'టీఎంసీ ప్రభుత్వం తాను పనిచేయదు, ఇతరులు పనిచేయడానికి అనుమతించదని, అందుకే బంగాల్ లో అనేక కేంద్ర పథకాలు నిలిచిపోయాయని' మోదీ ఆరోపించారు.

## పంజాబ్ ప్రభుత్వం కేజ్రీవాల్‌కు

# ATM'లా మారిపోయింది

- భగవంత్ మాన్ ప్రభుత్వంపై కేంద్ర హోం మంత్రి అమిత్ షా తీవ్ర విమర్శలు
- పంజాబ్ అప్పులు, మాదకద్రవ్యాలు, మత మార్పిడులు, అవినీతికి నిలయంగా మారిందంటూ ఘాటు వ్యాఖ్యలు



ఢిల్లీ: పంజాబ్ ముఖ్యమంత్రి భగవంత్ మాన్ ప్రభుత్వంపై కేంద్ర హోం మంత్రి అమిత్ షా తీవ్ర విమర్శలు గుప్పించారు. భగవంత్ మాన్ ప్రభుత్వం అవినీతిలో కూరుకుపోయిందని, ఆ పార్టీ అగ్రనేత అరవింద్ కేజ్రీవాల్‌కు ఒక మారిపోయిందని షా ఆరోపించారు. అప్పులు, డ్రగ్స్, అక్రమ మత మార్పిడులు, అవినీతి, గ్యాంగ్‌స్టర్ల అరాచకాలతో పంజాబ్ నాశనమైందన్నారు. మాదకద్రవ్యాల సమస్య నుంచి రాష్ట్రాన్ని విముక్తి చేయగలిగే శక్తి ప్రధానమంత్రి నరేంద్ర మోదీ, బీజేపీకి మాత్రమే ఉందన్నారు. శనివారం పంజాబ్‌లోని మోగా జిల్లా, కిల్లి చాహ్లన్ గ్రామంలో ఏర్పాటు చేసిన భారీ బహిరంగ సభలో అమిత్ షా పాల్గొని మాట్లాడారు. పంజాబ్ ప్రజలు గతంలో కాంగ్రెస్ పార్టీకి, శిరోమణి అకాలీదళ్, ఆమ్ ఆద్మీ పార్టీకి అవకాశాలు ఇచ్చారని మిగతా..2లో

## బ్లాక్ మార్కెటింగ్ చేస్తే

# కఠిన చర్యలు తప్పవు



- గ్యాస్ సిలిండర్ల సరఫరాలో ఏర్పడిన సమస్యలపై రాష్ట్ర పౌర సరఫరాల శాఖ మంత్రి ఎన్.ఉత్తమ్ కుమార్ రెడ్డి సమీక్ష నిర్వహించారు.
- రాష్ట్రంలో గృహ వినియోగ గ్యాస్ సిలిండర్లకు ఎలాంటి కొరత లేదని స్పష్టం చేశారు.

## అక్రమ మైనింగ్ పై

# ఎమ్మెల్యే మౌనం..?

- పేదల తిరుపతికి మైనింగ్ గండి.!
- పేదల తిరుపతిపై మైనింగ్ కుట్ర.
- ఆ ఏడుకొండలను కాపాడేది ఎవరు.?
- దేవరకద్ర ఎమ్మెల్యే జీఎంఆర్ ఇలాకలో అక్రమ మైనింగ్.
- దేవరకద్ర ఎమ్మెల్యే అక్రమ మైనింగ్ పై మౌనం ఎందుకు.



హైదరాబాద్ (వార్త నిర్భయం డెస్క్) ఆ ఎమ్మెల్యే స్టైలే వేరు. అభివృదే తన ఎజెండా.. ప్రతిపక్షాల విమర్శలు ఏమాత్రం పట్టించుకోకుండా ప్రజలకు సేవ చేయడమే ఆయన నైజం..అయితే ఆయన ఇలాకాలో విచ్చలవిడిగా జరిగే మైనింగ్ అక్రమ రవాణా విషయంలో కఠిన చర్యలు తీసుకోవడం లేదన్న ఆరోపణలు ఆయన్ను వెంటాడుతున్నాయి. దేవరకద్ర నియోజకవర్గంలో పార్టీని పరుగులు పెట్టించడంలో మంచి మేధావి అయినాడ మహబూబ్ నగర్ జిల్లా దేవరకద్ర నియోజకవర్గంలో అమ్మపురం గ్రామం శివారులో వెలసిన పవిత్ర క్షేత్రమైన శ్రీ కురుమూర్తి వెంకటేశ్వర స్వామి ఆలయం దాదాపు 1600 ఏళ్ల చరిత్ర కలిగిన పవిత్ర క్షేత్రంగా ప్రసిద్ధి చెందిన పవిత్ర క్షేత్రమైన శ్రీ కురుమూర్తి వెంకటేశ్వర స్వామి ఏడుకొండల్లో భారీగా మైనింగ్ తవ్వకాలు చేపట్టారు జరిగే అక్రమ మైనింగ్ దేవరకద్ర ఎమ్మెల్యే మధుసూదన్ రెడ్డి నియోజకవర్గంలోనే జరగటం ఆయనకు ఒక పెద్ద మైనస్ మారే అవకాశం ఉంది నియోజకవర్గంలో మిగతా..2లో

## బండి సంజయ్ పాదయాత్రలో...

# డ్రోన్ తగిలి తేనెటీగల దాడి

- 'అంజన్న ఆశీర్వాద యాత్ర' పేరిట కరీంనగర్‌లోని మహాశక్తి ఆలయం నుంచి కొండగట్టు వరకు చేపట్టిన పాదయాత్రలో బీజేపీ కార్యకర్తలు,
- తేనెటీగలు నలుగురు కార్యకర్తలపై దాడి చేశాయి. అప్రమత్తమైన బండి సంజయ్, ఆయన సిబ్బంది వారిని వెంటనే సమీపంలోని ఆసుపత్రికి తరలించారు.



హైదరాబాద్: కేంద్ర సహాయ మంత్రి బండి సంజయ్ పాదయాత్ర సందర్భంగా తేనెటీగలు దాడి చేశాయి. 'అంజన్న ఆశీర్వాద యాత్ర' పేరిట కరీంనగర్‌లోని మహాశక్తి ఆలయం నుంచి కొండగట్టు వరకు చేపట్టిన పాదయాత్రలో బీజేపీ కార్యకర్తలు, అభిమానులు పెద్ద ఎత్తున తరలి వచ్చారు. రామడుగు మండలం కోన్‌రావుపేట సమీపంలో పాదయాత్ర దృశ్యాలను చిత్రీకరించేందుకు పలువురు అభిమానులు డ్రోన్ ఎగురవేశారు. మిగతా..2లో


## శ్రీవారి దర్శనానికి భారీగా తరలివచ్చిన భక్తులు



- తిరుమలకు పోటెత్తిన భక్తులు
- అలిపిరి వద్ద బారులు తీరిన వాహనాలు
- అలిపిరి తనిఖీ కేంద్రం వద్ద వాహనాల రద్దీ
- అలిపిరి వద్ద భారీగా బారులు తీరిన వాహనాలు

తిరుపతి : తిరుమలకు సాధారణంగానే భక్తుల రద్దీ కొనసాగుతుంది. ఇక వరుస సెలవులు వస్తే అది మరింతగా పెరుగుతోంది. వారాంతపు సెలవులు కావటంతో తిరుమల దారులన్నీ భక్తులతో కిటకిటలాడుతున్నాయి. శనివారం శ్రీవారిని దర్శించుకునేందుకు భక్తులు పోటెత్తారు. సొంత వాహనాల్లో తరలి రావటంతో మిగతా..2లో

## లేని గ్యాస్ కొరతను సృష్టించి ప్రజలను భయపెడుతున్నారు



ప్రపంచవ్యాప్తంగా యుద్ధ పరిస్థితుల వల్ల అనేక దేశాల్లో ఇంధన ధరలు ఆకాశాన్ని తాకుతున్నా, దేశంలో అసలు గ్యాస్ కొరత అనేదే లేదని స్పష్టం చేసిన ఆయన, కొంతమంది కావాలనే లేని కొరతను సృష్టించి ప్రజలను భయపెడుతున్నారని ఆరోపించారు.

హైదరాబాద్: గ్యాస్ కొరత, మూసీ ప్రాజెక్టు అంశాలపై ప్రభుత్వ తీరును తెలంగాణ రాష్ట్ర బీజేపీ అధ్యక్షుడు రాంచందర్ రావు తీవ్రంగా ఎండగట్టారు. దేశంలో అసలు గ్యాస్ కొరత అనేదే లేదని స్పష్టం చేసిన ఆయన, కొంతమంది కావాలనే లేని కొరతను సృష్టించి ప్రజలను భయపెడుతున్నారని ఆరోపించారు. మిగతా..2లో

## నవరత్నాలు కాదు అప్పుల రత్నాలు ఇచ్చారు..

# జగన్‌పై ఎమ్మెల్యే మాధవి ఫైర్



- మాజీ సీఎం జగన్‌పై ఎమ్మెల్యే గల్లా మాధవి ఆగ్రహం వ్యక్తం చేశారు.
- జగన్ పాపాల భారాన్ని కూటమి ప్రభుత్వంతోపాటు ప్రజలు కూడా మోస్తున్నారని మండిపడ్డారు.

అమరావతి, మార్చి 14: మాజీ సీఎం జగన్ మోహన్ రెడ్డి పాలనపై గుంటూరు వెస్ట్ ఎమ్మెల్యే గల్లా మాధవి తీవ్రస్థాయిలో విమర్శలు గుప్పించారు. శనివారం నాడు మీడియాతో మాట్లాడుతూ.. గంటల తరబడి జగన్ మీడియా ముందుకు వచ్చి సోది చెబుతున్నారని ప్రజలు భావిస్తున్నారని ఎమ్మెల్యే ఎద్దేవా చేశారు. జగన్ నిజాలు మాట్లాడితే బాగుండేదని..

## గిరిజనుల మధ్య జనసేన ఆవిర్భావ దినోత్సవం

# ప్రజల సమస్యలు తెలుసుకున్న జనసేనాని

- అల్లూరి జిల్లాలో జనసేన పార్టీ పతాకాన్ని ఆవిష్కరించిన పవన్
- ఓనూరు నుంచి నందిగరువుకు కాలినడకన వెళ్తూ రోడ్డు పనులు పరిశీలన
- తాగునీటి వసతులను గిరిజనుల నుంచి అడిగి తెలుసుకున్న పవన్



అమరావతి : 'ఎవరికి ఏ సమస్య ఉన్నా నాతో పంచుకోండి. మీ కష్టాలు వినేందుకే వచ్చా' అని జనసేన అధినేత, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ గిరిజనులకు స్పష్టం చేశారు. అల్లూరి జిల్లాలో గిరిజనుల మధ్యే జనసేన పార్టీ ఆవిర్భావ దినోత్సవాన్ని పవన్ నిర్వహించారు. అడవితల్లి బాట పథకంలో భాగంగా నిర్మించిన రహదారుల పరిశీలనకు పాడేరు మండలం నందిగరువు గిరిజన గ్రామానికి వచ్చిన ఆయన దారి పొడవునా గిరిపుత్రులతో మమేకమయ్యారు. జనసేన పార్టీ ఆవిర్భావ దినోత్సవాన్ని ఈసారి ప్రజల మధ్యలోనే నిర్వహించాలని నిర్ణయించిన అధినేత పవన్‌కల్యాణ్ ఈ క్రమంలో గిరిజనుల చెంతకు వచ్చారు. అడవితల్లి బాట పథకంలో భాగంగా నిర్మించిన రహదారులు పరిశీలనతో గిరిపుత్రుల బాగోగులు తెలుసుకునేందుకు ఆయన అల్లూరి జిల్లాలో పర్యటించారు. ముందుగా అల్లూరి జిల్లా ఓనూరు నుంచి నందిగరువుకు మిగతా..2లో

## అమరావతి గ్రామాల్లో సౌకర్యాలపై

# మంత్రి నారాయణ కీలక ప్రకటన



- గ్రామస్థుల నుంచి సమస్యలను అడిగి తెలుసుకున్న మంత్రి, మౌలిక సదుపాయాల కల్పనపై స్పష్టమైన హామీ ఇచ్చారు.
- పనులు ప్రారంభించిన ఆరు నెలల్లోనే పూర్తి చేస్తామని వెల్లడించారు.
- రాజధాని నిర్మాణ గడువులపై కూడా నారాయణ కీలక వివరాలు వెల్లడించారు.

అమరావతి : ఆంధ్రప్రదేశ్ రాజధాని అమరావతి నిర్మాణంలో భాగంగా రాజధాని గ్రామాలను అంతర్జాతీయ ప్రమాణాలతో

మొదటి పేజీ తరువాయి

## అక్రమ మైనింగ్ పై ఎమ్మెల్యే మౌనం..?

భారీ ఎత్తున మైనింగ్ జరుగుతున్న ఎమ్మెల్యే మధుసూదన్ రెడ్డికి దృష్టికి రాలేదా అని ప్రజల అనుమానం వ్యక్తం చేస్తున్నారు దేవరకద్ర నియోజకవర్గ పరిధిలో జరిగే అక్రమ మైనింగ్ వ్యవహారం పవిత్ర పుణ్యక్షేత్రమైన శ్రీ కురుమూర్తి వెంకటేశ్వర స్వామి సన్నిధిలో అక్రమ మైనింగ్ జరుగుతుందని ప్రతి నోటా వినిపిస్తున్న మాట. అక్రమ మైనింగ్ అరికట్టవలసిన స్థానిక దేవరకద్ర ఎమ్మెల్యే మధుసూదన్ రెడ్డి మాత్రం నిమ్మకు నీరెత్తనట్లు వ్యవహరిస్తున్నారన్న టాక్ ప్రతి నోటా జోరుగా వినిపిస్తుంది. అక్రమ మైనింగ్ అధికార పార్టీకి చెందిన ఎమ్మెల్యే మధుసూదన్ రెడ్డి నాయకుల కనుసైగల్లోనే ఈ అక్రమ మైనింగ్ జరుగుతుందని టాక్ వినిపిస్తోంది. స్థానిక ఎమ్మెల్యే పై స్థానిక ప్రజలు ఆరోపణలు గుప్పించిన నిరసన లు తెలియజేశారు దేవరకద్ర నియోజకవర్గంలో ఇంత దారుణం జరుగుతుంటేడ కోట్లాది రూపాయల మైనింగ్ ఇతర తరలిపోతుంటే.. ఎమ్మెల్యే జి మధుసూదన్ రెడ్డి ఎందుకు మౌనంగా ఉన్నారో అర్థం కావడం లేదని నియోజకవర్గంతో పాటు జిల్లా ప్రజలు కూడా చర్చించుకుంటున్నారు. ఎమ్మెల్యే జిఎంఆర్ నియోజకవర్గంలో ప్రజలకు అందుబాటులో ఉంటూ కార్యకర్తలకు సహాయ సహకారాలు అందించడం బాగానే ఉంది. కానీ.., అక్రమ మైనింగ్ ను అరికట్టడంలో మాత్రం విఫలం అయ్యారని విమర్శలు నియోజకవర్గంలో దారుణం జరుగుతుందా నియోజకవర్గ ప్రజలకు ఎంతో సహాయ సహకారాలు అందిస్తూ మంచి పేరు తెచ్చుకున్న ఎమ్మెల్యే జి మధుసూదన్ రెడ్డి మైనింగ్ విషయంలో మాత్రం సైలెంట్ గా ఉండడంతో ప్రజల నుంచి విమర్శలు వస్తున్నాయి నియోజకవర్గంలో పేదల తిరుపతిగా పేరుగాంచిన పవిత్రమైన పుణ్యక్షేత్రంగా ప్రసిద్ధి చెందిన అక్రమ మైనింగ్ విచ్చలవిడిగా దోచుకుంటుంటే నియోజకవర్గ శ్రీ కురుమూర్తి స్వామి భక్తులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు అక్రమ మైనింగ్ పై దేవరకద్ర ఎమ్మెల్యే మధుసూదన్ రెడ్డి ఎలా రియాక్ట్ అవుతారో వేచి చూడాల్సి ఉంది.

### అమరావతి గ్రామాల్లో సౌకర్యాలపై
## మంత్రి నారాయణ కీలక ప్రకటన

అభివృద్ధి చేస్తామని పురపాలక శాఖ మంత్రి నారాయణ ప్రకటించారు. అమరావతి పరిధిలోని అనంతవరం, నెక్కల్లు గ్రామాల్లో స్థానిక ఎమ్మెల్యే శ్రవణ్ కుమార్, సీఆర్డీఏ అధికారులతో కలిసి ఈరోజు నిర్వహించిన గ్రామసభల్లో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా గ్రామస్థుల నుంచి సమస్యలను అడిగి తెలుసుకున్న మంత్రి, మౌలిక సదుపాయాల కల్పనపై స్పష్టమైన హామీ ఇచ్చారు. రాజధాని మాస్టర్ ప్లాన్‌లో భాగంగా గ్రామ కంతాల బయట ఏ తరహా అత్యాధునిక సౌకర్యాలు ఉంటాయో, గ్రామాల్లో కూడా అదే స్థాయిలో అభివృద్ధి చేస్తామని మంత్రి వివరించారు. ముఖ్యంగా అండర్ గ్రౌండ్ డ్రైనేజీ, స్టార్మ్ వాటర్ వ్యవస్థ, ఎల్ఈడీ వీధి దీపాలు, నాణ్యమైన సిమెంట్ రోడ్ల నిర్మాణం చేపడతామని... పనులు ప్రారంభించిన ఆరు నెలల్లోనే పూర్తి చేస్తామని వెల్లడించారు. ప్రస్తుతం రాజధాని నిర్మాణ పనుల్లో సుమారు 30,000 మంది కార్మికులు నిరంతరం శ్రమిస్తున్నారని ఆయన ఈ సందర్భంగా గుర్తుచేశారు. రాజధాని నిర్మాణ గడువులపై కూడా నారాయణ కీలక వివరాలు వెల్లడించారు. ఈ ఏడాది జూన్ నాటికి ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, అధికారుల నివాస భవనాలు అందుబాటులోకి వస్తాయని తెలిపారు. అలాగే, 2027 జూన్ నాటికి 360 కిలోమీటర్ల ట్రంక్ రోడ్లు, 1,500 కిలోమీటర్ల లేఅవుట్ రోడ్ల నిర్మాణాన్ని పూర్తి చేయడమే లక్ష్యంగా పెట్టుకున్నామని చెప్పారు. ఇక అమరావతికి తలమానికంగా నిలిచే ఐకానిక్ భవనాలు 2028 డిసెంబర్ నాటికి పూర్తవుతాయని వివరించారు. నిన్ననే ఉండవల్లి వద్ద స్టీల్ బ్రిడ్జ్ పనులను పరిశీలించిన మంత్రి, నేడు నేరుగా గ్రామాల్లో పర్యటించి ప్రజలకు భరోసా కల్పించడం విశేషం.

### నవరత్నాలు కాదు అప్పుల రత్నాలు ఇచ్చారు..
## జగన్‌పై ఎమ్మెల్యే మాధవి ఫైర్

ఆయన పాపాల భారాన్ని కూటమి ప్రభుత్వంతోపాటు ప్రజలూ మోస్తున్నారని మండిపడ్డారు. అధికారంలోకి వచ్చిన వెంటనే కూటమి ప్రభుత్వం జగన్ హయాంలో చేసిన అప్పుల కుప్పపై శ్వేతపత్రం విడుదల చేసిందని తెలిపారు. కాగ్ అని సరిగ్గా పలకలేని వాళ్లు గంటల తరబడి ప్రెస్‌మీట్లు పెట్టి మాట్లాడుతున్నారని విమర్శించారు. వైసీపీ హయాంలో కాగ్‌కు తెలియకుండా కార్పొరేషన్లను తాకట్టుపెట్టి చేసిన అప్పులకు జగన్ సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. నవరత్నాలు ఇవ్వలేదు కానీ రూ.9లక్షల కోట్లకు పైగా అప్పుల 'రత్నాలు' ప్రజలకు ఇచ్చారని ఎమ్మెల్యే మాధవి ఆగ్రహం వ్యక్తం చేశారు. స్కామ్‌లు చేయడానికే నవరత్నాలు అనే పేరుతో ప్రజాధనాన్ని దోచేశారని ఆరోపించారు. ఎవరి జేబులు నింపుకోవడానికి అప్పులు చేశారో జగన్ చెప్పాలని డిమాండ్ చేశారు. ఒక తల్లికి ఇద్దరు పిల్లలుంటే ఒకరికే అమ్మఒడి ఇచ్చి మరొకరికి అన్యాయం చేశారని ఆమె విమర్శించారు. కూటమి ప్రభుత్వం ప్రతి రూపాయికి లెక్క చెబుతోందని ఎమ్మెల్యే గల్లా మాధవి తెలిపారు. జగన్‌కు సమాధానం కావాలంటే అసెంబ్లీకి రావాలని సూచించారు. వైసీపీ హయాంలో ప్రతిదీ కల్తీ అయ్యిందని, భగవంతుడి ప్రసాదాన్నీ భయం, భక్తి లేకుండా కల్తీ చేశారని ఆరోపించారు. హత్యలు, కుట్రలు, దోపిడీలు చేస్తారని.. కానీ ఎవరూ మాట్లాడకూడదని కోర్టుల చుట్టూ తిరుగుతారని వైసీపీపై ఎమ్మెల్యే తీవ్ర ఆరోపణలు చేశారు. అధికారం కోసం సొంత బాబాయ్‌పై గొడ్డలి వేటు వేసి, ఆ హత్య గురించి మాట్లాడకూడదని గ్యాగ్ ఆర్డర్ తెచ్చుకున్న ఘనత జగన్‌దని వ్యాఖ్యానించారు. జంతు కొవ్వు, ప్రమాదకర రసాయనాలతో తిరుమల లడ్డూను కల్తీ చేసి లక్షలాది భక్తుల ఆరోగ్యం, విశ్వాసాన్ని నాశనం చేశారని ఆగ్రహించారు. ఆ పాపం బయటపడుతుంటే 'ఎవరూ మాట్లాడకూడదు' అని సుప్రీంకోర్టు మెట్లు ఎక్కి మొట్టికాయలు తిన్నారని వైసీపీపై విమర్శలు గుప్పించారు. వైసీపీ పిటిషన్ కేవలం క్రిమినల్ కేసులో నిందితులను రక్షించడానికి చేసిన పనికిమాలిన ప్రయత్నమని సుప్రీంకోర్టు కొట్టేసిందని పేర్కొన్నారు. కల్తీ నెయ్యిపై చర్చ జరగకుండా అసెంబ్లీ నుంచి వైసీపీ నేతలు పారిపోయారంటూ ఎమ్మెల్యే గల్లా మాధవి వ్యాఖ్యలు చేశారు.

## సీఎం రేవంత్ రెడ్డిని ఇఫ్తార్ విందుకు ఆహ్వానించిన మంత్రి అజారుద్దీన్

ఈ మాసంలో నాయకులు, ప్రముఖులు మత సామరస్యాన్ని పెంపొందించేందుకు ఇఫ్తార్ విందులు ఏర్పాటు చేయడం ఆనవాయితీగా వస్తోంది. ఇందులో భాగంగానే మంత్రి అజారుద్దీన్ ఈ కార్యక్రమాన్ని చేపట్టారు.

### బండి సంజయ్ పాదయాత్రలో...
## డ్రోన్ తగిలి తేనెటీగల దాడి

అది పక్కనే ఉన్న చెట్టుకు ఉన్న తేనెతుట్టెకు తగిలింది. దీంతో తేనెటీగలు లేచి, పలువురు కార్యకర్తలపై దాడి చేశాయి. తేనెటీగల దాడితో కార్యకర్తలు భయాందోళనకు గురయ్యారు. తేనెటీగలు నలుగురు కార్యకర్తలపై దాడి చేశాయి. అప్రమత్తమైన బండి సంజయ్, ఆయన సిబ్బంది వారిని వెంటనే సమీపంలోని ఆసుపత్రికి తరలించారు. ఈ ఘటనతో పాదయాత్రకు కొద్దిసేపు అంతరాయం ఏర్పడింది. అనంతరం వైద్యులు బండి సంజయ్‌కి రొటీన్ వైద్య పరీక్షలు చేశారు. ఆ తర్వాత పాదయాత్ర తిరిగి ప్రారంభమైంది. ఈ అంజన్న ఆశీర్వాద యాత్ర కరీంనగర్ నుంచి కొండగట్టు వరకు 40 కిలోమీటర్లు కొనసాగుతుంది. ఉదయం ప్రారంభమైన ఈ యాత్ర సాయంత్రానికి చేరుకుంటుంది.

## శ్రీవారి దర్శనానికి భారీగా తరలివచ్చిన భక్తులు

అలిపిరి తనిఖీ కేంద్రం వద్ద వాహనాల రద్దీ పెరిగిపోయింది. అలిపిరి తనిఖీ కేంద్రం వద్ద భద్రతా సిబ్బంది క్షుణ్ణంగా పరిశీలిస్తుండటంతో వాహనాల తనిఖీ ఆలస్యమవుతోంది. ఫలితంగా అలిపిరి ముఖద్వారం వరకు వాహనాలు బారులు తీరాయి. టీటీడీ అధికారులు తనిఖీలు నిర్వహిస్తూనే వాహన రద్దీని నియంత్రిస్తున్నారు. వైభవంగా శ్రీవారి మెట్లోత్సవం: టీటీడీ అన్నమాచార్య ప్రాజెక్టు ఆధ్వర్యంలో నిర్వహించిన మెట్లోత్సవం వేడుకలు ఘనంగా జరిగాయి. తాళ్లపాక అన్నమాచార్యుల 523వ వర్ధంతిని పురస్కరించుకుని అలిపిరి పాదాల మండపం వద్ద నిర్వహించిన వేడుకల్లో టీటీడీ అన్నమాచార్య ప్రాజెక్టు ప్రత్యేక అధికారి మేడసాని మోహన్, అన్నమాచార్య ప్రాజెక్టు సంచాలకులు లత, అన్నమాచార్య వంశీయులు తాళ్లపాక హరినారాయణాచార్యులు పాల్గొన్నారు. అన్నమాచార్య ప్రాజెక్టు కళాకారులతో పాటు ఏపీ, తెలంగాణ, తమిళనాడు రాష్ట్రాల నుంచి వచ్చిన వెయ్యికి పైగా భజన మండళ్ల సభ్యులు మెట్లోత్సవం వేడుకల్లో పాల్గొన్నారు. శ్రీ అన్నమాచార్యుల వర్ధంతి ఉత్సవాలలో పాల్గొనేందుకు సింగపూర్ కు చెందిన భాగ్యమూర్తి ఆధ్వర్యంలో 20 మంది కళాకారులు పాల్గొన్నారు. కళాకారుల నృత్యాలు, చెక్కభజనలు, కోలాటాలతో అలిపిరి ప్రాంతం గోవింద నామస్మరణలతో మారుమ్రోగింది. అలిపిరి పాదాల మండపం నుంచి భజన బృందాలు సంప్రదాయ భజనలు చేస్తూ మెట్ల మార్గం ద్వారా తిరుమలకు చేరుకున్నారు.

## లేని గ్యాస్ కొరతను సృష్టించి ప్రజలను భయపెడుతున్నారు

ప్రపంచవ్యాప్తంగా యుద్ధ పరిస్థితుల వల్ల అనేక దేశాల్లో ఇంధన ధరలు ఆకాశాన్ని తాకుతున్నా, ప్రధాని మోదీ నాయకత్వంలోని ప్రభుత్వం భారత్‌లో ధరలను నియంత్రణలో ఉంచిందని గుర్తుచేశారు. గతంలో రూ. 1,200 వరకు ఉన్న గ్యాస్ ధరను రూ. 900లకు తగ్గించి సామాన్యుడిపై భారం తగ్గించిన ఘనత కేంద్రానిదేనని ఆయన ధీమా వ్యక్తం చేశారు. ఇక మూసీ పునరుజ్జీవన ప్రాజెక్టు విషయంలో బీజేపీ వైఖరిని స్పష్టం చేస్తూ, తాము నది శుద్ధికి వ్యతిరేకం కాదని, కానీ ప్రాజెక్టు పేరుతో పేదల ఇళ్లను కూల్చడాన్ని మాత్రం ఎట్టి పరిస్థితుల్లోనూ సహించబోమని రాంచందర్ రావు హెచ్చరించారు. మూసీ ప్రాజెక్టు కోసం 50 మీటర్ల బఫర్ జోన్ అవసరమే లేదని, కేవలం ఒక గాంధీ విగ్రహం ఏర్పాటు కోసం 100 ఎకరాల భూమిని సేకరించాలని చూడటం విడ్డూరంగా ఉందని ఆయన విమర్శించారు. గుజరాత్‌లో సబర్మతి ప్రాజెక్టును ఎవరికీ నష్టం కలగకుండా ఏ విధంగా పూర్తి చేశారో ప్రభుత్వం గమనించాలని సూచించారు.

## మమత సర్కార్ కు కౌంట్ డౌన్ ప్రారంభమైంది- బంగాల్ లో 'మార్పు అనే తుపానును' ఎవరూ ఆపలేరు

మొదటి పేజీ తరువాయి

బంగాల్ లో మార్పు ఆసన్నమైందని గ్రహించిన టీఎంసీ కలవరపడుతోందన్నారు. అందుకే ఈ ర్యాలీకి రాకుండా ప్రజలను అడ్డుకునే ప్రయత్నం చేసిందని ఆరోపించారు. అయితే ఎన్ని వ్యూహాలు పన్నినప్పటికీ ప్రజలు ర్యాలీకి హాజరుకాకుండా మమతా సర్కార్ ఆపలేకపోయిందని ఎద్దేవా చేశారు. అంతేకాదు, టీఎంసీ ప్రభుత్వం మహిళలపై అత్యాచారాలకు పాల్పడేవారికి రక్షణ కల్పిస్తోందని, ఇందుకు సందేశ్ ఖలి, ఆర్ జీ కర్ ఘటనే నిదర్శనమని అన్నారు. టీఎంసీ ప్రజావ్యతిరేక విధానాల వల్ల, చంద్రకోనకు చెందిన బంగాళాదుంప రైతులు బలవన్మరణానికి పాల్పడ్డారని అన్నారు. రాష్ట్రపతి ద్రౌపది ముర్మును అవమానించి, టీఎంసీ అన్ని హద్దులూ దాటేసిందని మోదీ ఆగ్రహం వ్యక్తం చేశారు. 'టీఎంసీ కేవలం రాష్ట్రపతినే కాదు, దేశంలోని గిరిజనులను, ప్రజలను, రాజ్యాంగాన్ని అవమానించింది' అని విమర్శించారు. బంగాల్ లో అసెంబ్లీ ఎన్నికలు సమీపిస్తున్న తరుణంలో మోదీ, మమతా సర్కార్ ను లక్ష్యంగా చేసుకుని ఈ ఘాటు వ్యాఖ్యలు చేయడం గమనార్హం.

### ఎన్నికల కోసం- అభివృద్ధి పనులు!

త్వరలో అసెంబ్లీ ఎన్నికలు జరగనున్న నేపథ్యంలో ప్రధాని



నరేంద్ర మోదీ శనివారం బంగాల్ లో రూ.18,680 కోట్ల విలువైన రవాణా, మౌలిక సదుపాయాల ప్రాజెక్టులను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, దేశాభివృద్ధిలో ఒక కొత్త అధ్యాయం ఈ బంగాల్ నుంచే లిఖించబడుతోందని పేర్కొన్నారు. అలాగే ఖరగ్ పూర్ -మోరెగ్రామ్ ఎకనామిక్ కారిడార్ కు కూడా ఆయన శంకుస్థాపన చేశారు. 231 కి.మీ పొడవుతో, నాలుగు వరుసల్లో, ఐదు విభాగాలుగా ఈ ఖరగ్ పూర్ -మోరెగ్రామ్ ఆర్థిక కారిడార్ ను నిర్మించనున్నారు. దీని వల్ల సుమారు 120 కి.మీ దూరం తగ్గుతుంది. దాదాపు 7-8 గంటల సమయం ఆదా అవుతుంది. ఈ రహదారి పశ్చిమ మేదినీపూర్ , బంకురా, హుగ్లీ, పూర్బా బర్ధమాన్ , బీర్భూమ్ , ముర్షిదాబాద్ జిల్లాల గుండా వెళ్తుంది. ఈ కారిడార్ ఎన్ హెచ్-16, ఎన్ హెచ్-19, ఎన్ హెచ్ -14, ఎన్ హెచ్ -12 వంటి కీలక జాతీయ రహదారులను కలుపుతూ, మల్టీ-కారిడార్ కనెక్టివిటీని బలోపేతం చేస్తుందని అధికారులు చెబుతున్నారు. వీటితో పాటు ఎన్ హెచ్ -14పై 5.6 కి.మీ పొడవైన దుబ్రాజ్ పూర్ బైపాస్ నిర్మాణానికి, అలాగే కంసాబతి, శిలాబతి నదులపై అదనపు నాలుగు వరుసల ప్రధాన వంతెనల నిర్మాణానికి మోదీ శంకుస్థాపన చేశారు. అంతేకాదు ఎన్ హెచ్ -19, ఎన్ హెచ్ -114 విభాగాలను కూడా ఆయన ప్రారంభించారు. ఇవి రోడ్డు భద్రతను మరింత పెంచి, ప్రయాణ సమయాన్ని, కాలుష్యాన్ని తగ్గిస్తాయని అధికారులు తెలిపారు. రైల్వే ప్రాజెక్టులు పురూలియా-ఆనంద్ విహార్ టెర్మినల్ ఎక్స్ ప్రెస్ ను ప్రధాని జెండా ఊపి ప్రారంభించారు. అమృత్ స్టేషన్ పథకం కింద అభివద్ధి చేసిన కామాఖ్యగురి, అనార, తమ్లుక్ , హల్దియా, బాహాభూమ్ , సియురి అనే 6 రైల్వే స్టేషన్ లను ఆవిష్కరించారు బెల్దా-దాంతన్ మధ్య 16 కి.మీ పొడవైన మూడో రైల్వే లైన్ ను, కలైకుండ-కనిమోహులి మధ్య ఆటోమేటిక్ బ్లాక్ సిగ్నలింగ్ వ్యవస్థను జాతికి అంకితం చేశారు. ఈ సందర్భంగా భారతీయ రైల్వేలను ఆధునీకరించడానికి ఒక మిషన్ మోడ్ లో తాము పనిచేస్తున్నామని మోదీ పేర్కొన్నారు.

## పంజాబ్ ప్రభుత్వం కేజ్రీవాల్‌కు »ATM'లా మారిపోయింది

మొదటి పేజీ తరువాయి

2027లో జరగబోయే అసెంబ్లీ ఎన్నికల్లో రాష్ట్ర ప్రజలు బీజేపీకి ఒక్క అవకాశం ఇవ్వాలని విజ్ఞప్తి చేశారు. రాబోయే ఎన్నికల్లో బీజేపీని గెలిపిస్తే అధికారంలోకి వచ్చిన రెండేళ్లలోనే మాదకద్రవ్యాల వ్యాపారాన్ని సమూలంగా నిర్మూలిస్తామని ఆయన హామీ ఇచ్చారు. "ఈ ప్రభుత్వంలో శాంతిభద్రతల పరిస్థితి దారుణంగా ఉంది. 2026లో ముగ్గురు గ్రామ సర్పంచులు హత్యకు గురయ్యారు. గ్యాంగ్‌స్టర్లు ప్రజల నుంచి బలవంతంగా డబ్బులు వసూలు చేస్తున్నారు. అదేవిధంగా, రాష్ట్రం పూర్తిగా మాదకద్రవ్యాల ముప్పుతో సతమతమౌతోంది. రైతులు కూడా ఎన్నో విధాలుగా నష్టపోతున్నారు. మరోవైపు, ప్రభుత్వం పూర్తిగా అవినీతిలో మునిగిపోయింది. దిల్లీ నుంచి వచ్చిన నలుగురు సుబదార్లు, రాష్ట్రంలో కూర్చొని సంపదనంతా బయటకు తరలిస్తున్నారు. భగవంత్ మాన్ కేవలం కేజ్రీవాల్ కు పైలట్ గా మాత్రమే వ్యవహరిస్తున్నారు."


**- అమిత్ షా, కేంద్ర హోం మంత్రి**

మాదకద్రవ్యాల వ్యాపారాన్ని అంతం చేసే ధైర్యం వారికి లేదు!

మరోవైపు, రాష్ట్రంలో శాంతిభద్రతల గురించి షా ప్రస్తావించారు. రాష్ట్రంలో మాదకద్రవ్యాల ముప్పును అంతం చేసే ధైర్యం 'ఆప్'నకు లేదని, దాన్ని అరికట్టడంలో కాంగ్రెస్, అకాలీలు ఇప్పటికే విఫలమయ్యాయని విమర్శించారు. అయితే వాటిని రాష్ట్రం నుంచి పూర్తిగా తొలగించగలిగే వారు ఎవరైనా ఉన్నారంటే, అది కేవలం నరేంద్ర మోదీ ప్రభుత్వమేనని షా వ్యాఖ్యానించారు. ఎందుకంటే, తమ ప్రభుత్వం హయాంలో జమ్ము కశ్మీర్‌లో ఆర్టికల్ 370ని రద్దు చేశామని, ఉగ్రవాదం కూడా చివరి దశలో ఉందని, నక్సలిజం నేడు అంతిమ దశకు చేరుకుందని షా పేర్కొన్నారు. కాబట్టి, రాబోయే ఎన్నికల్లో తమను గెలిపిస్తే రెండేళ్లలో పంజాబ్‌లో మాదకద్రవ్యాల వ్యాపారాన్ని సమూలంగా నిర్మూలిస్తామని షా హామీ ఇచ్చారు.

### హామీలను నెరవేర్చిందా?

మరోవైపు, రాష్ట్రంలో నెలకొన్న ప్రతికూల పరిస్థితుల కారణంగా పరిశ్రమలు పంజాబ్‌ను విడిచిపెట్టి వెళ్లిపోతున్నాయని, ఫలితంగా నిరుద్యోగులు పెరుగుతున్నారని షా వ్యాఖ్యానించారు. ఎన్నికల సమయంలో మాన్ ప్రభుత్వం ఇచ్చిన హామీలను (అన్ని పంటలకు కనీస మద్దతు ధర కల్పించడం, వృద్ధాప్య పెన్షన్ మొత్తాన్ని పెంచడం)



నెరవేర్చిందా అని ఆయన ప్రశ్నించారు. ఇదిలా ఉండగా, 2027లో పంజాబ్ లో జరగబోయే అసెంబ్లీ ఎన్నికలను దృష్టిలో ఉంచుకుని అమిత్ షా మాట్లాడారు. ప్రజలు తమకు ఒక్క అవకాశం ఇస్తే అంతా మార్చి చూపిస్తామన్నారు. గతంలో అకాలీదళ్ సర్కార్ లో బీజేపీ భాగస్వామిగా ఉన్న విషయాన్ని ఆయన గుర్తు చేశారు. ఇప్పుడు పంజాబ్ ప్రజల ఆశీస్సులు తీసుకునేందుకే తాను ఇక్కడికి వచ్చానని చెప్పారు.

## కూటమితో పొత్తు పెట్టుకునే ప్రసక్తే లేదు

మొదటి పేజీ తరువాయి



రాష్ట్రంలో రాజకీయ చర్చలు వేడెక్కాయి. ముఖ్యంగా దళపతి విజయ్ నేతృత్వంలోని తమిగళ వెట్రి కజగంపైనే అందరి దృష్టి నెలకొంది. అన్నాడీఎంకే నేతృత్వంలోని ఎన్ డీఏతో పొత్తు ఉంటుందని వార్తలు వస్తోన్న ఈ క్రమంలో విజయ్ పార్టీ క్లారిటీ ఇచ్చింది. ఎన్ డీఏ కూటమితో పొత్తుకు ఎటువంటి ఆస్కారం లేదని స్పష్టం చేసింది. ఈ విషయమై జరుగుతున్న చర్చలు కేవలం ఊహాగానాలు మాత్రమే అని కొట్టిపారేసింది. టీవీకే జిల్లా కార్యదర్శులతో జరిగిన వర్చువల్ సమావేశంలో పార్టీ బలాబలాలు సహా పొత్తులపై చర్చ జరిగిందని ఆ పార్టీ ప్రధాన కార్యదర్శి ర్మల్ కుమార్ తెలిపారు. ఎన్ డీఏతో పొత్తుకు అవకాశమే లేదన్న ఆయన సిద్ధాంతాల పరంగా బీజేపీ తమకు శత్రువని పేర్కొన్నారు. ఎన్నికల్లో పొత్తు పెట్టుకొని పోటీ చేస్తే విజయావకాశాలు మెరుగ్గా ఉంటాయని జిల్లా కార్యాదర్శులు, టీవీకే ప్రధాన కార్యదర్శికి తెలియజేసినట్లు తెలిసింది. ప్రజల సమస్యల నుంచి దృష్టి మళ్లించేందుకు ఈ ప్రచారం జరుగుతోందని పేర్కొంటూ, పార్టీ సభ్యులు అధికారిక ప్రకటనలనే నమ్మాలని కోరారు.

### 'తమిళనాడు ప్రజల సమస్యలపై దృష్టి'

అటు టీవీకేతో పొత్తు గురించి తమిళనాడు బీజేపీ అధ్యక్షుడు నైనార్ నాగేంద్రన్ ను ప్రశ్నించగా, ఆయన సూటిగా సమాధానం ఇవ్వలేదు. మీరు కూటమి గురించి ఆలోచిస్తున్నారని, తను మాత్రం తమిళనాడు ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలపైనే దృష్టి ఉందని చెప్పారు. ముఖ్యంగా చట్టవ్యవస్థ వైఫల్యం, మహిళల భద్రతపై ఆందోళన చెందుతున్నాని అన్నారు. టీవీకే స్థాపన సమయంలో విజయ్ తమ ప్రధాన రాజకీయ ప్రత్యర్థి డీఎంకే అని, సిద్ధాంతపరమైన ప్రత్యర్థి బీజేపీ అని స్పష్టం చేశారు. అయితే ఎన్ డీఏ కూటమిలో చేరేందుకు ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ మధ్యవర్తిత్వం చేసినట్లు వచ్చిన వార్తలు వచ్చాయి. దీంతో టీవీకేఎన్ డీఏ కూటమి అవకాశంపై చర్చలు మళ్లీ తెరపైకి వచ్చాయి. టీవీకేను ఎన్ డీఏలో చేర్చేందుకు కేంద్ర హోంమంత్రి అమిత్ షా కూడా ఆసక్తి చూపుతున్నారని ప్రచారం జరిగింది. ఈ క్రమంలో పార్టీ క్లారిటీ ఇవ్వడంతో పొత్తుపై స్పష్టత వచ్చింది.

### అభ్యర్థుల ఎంపికపై కసరత్తు

ఇక ఎన్నికల్లో పోటీ చేసేందుకు టీవీకే ఇప్పటికే అభ్యర్థుల ఎంపిక ప్రక్రియను ప్రారంభించింది. పార్టీకి వచ్చిన దరఖాస్తుల్లో నుంచి సుమారు 60 మందిని విజయ్ ఇంటర్వ్యూ చేసి కొన్ని నియోజకవర్గాలకు అభ్యర్థులుగా ఎంపిక చేసినట్లు సమాచారం. అయితే కూటమి ఏర్పడితే ఆ సీట్లలో కొన్ని మిత్రపక్షాలకు ఇవ్వాల్సి వస్తుందా అనే అంశంపై కూడా జిల్లా నాయకుల అభిప్రాయాలు తీసుకున్నట్లు తెలుస్తోంది. మరోవైపు అన్నాడీఎంకే నేతృత్వంలోని ఎన్ డీఏ సీట్ల కేటాయింపుపై చర్చలను ఇంకా ప్రారంభించ లేదు. ఇక అధికార డీఎంకే నేతృత్వంలోని కూటమిలో భాగమైన 21 పార్టీలతో సీట్ల కేటాయింపులపై చర్చలు కొనసాగుతున్నాయి. ఇప్పటికే పొత్తులో భాగంగా మిత్రపక్షం కాంగ్రెస్ కు డీఎంకే 28 సీట్లు కేటాయించింది

### ఎన్నికల తేదీల కోసం ఎదురుచూపులు

కాగా, తమిళనాడు అసెంబ్లీ గడువు మే 10న ముగియనుంది. త్వరలోనే ఎన్నికల తేదీలను ప్రకటించే అవకాశం ఉంది. ఈ ఎన్నికల్లో అధికార డీఎంకే- కాంగ్రెస్ కలిసి పోటీ చేయనున్నాయి. బీజేపీ-అన్నాడీఎంకే కలిసి పోటీ చేస్తున్నాయి. నటుడు విజయ్ కూడా బరిలోకి దిగడంతో తమిళనాడు అసెంబ్లీ ఎన్నికల్లో త్రిముఖ పోరు నెలకొంది. ఎన్నికల నేపథ్యంలో ఇప్పటికే రాష్ట్ర రాజకీయ పార్టీలతో ఎన్నికల కమిషనర్ జ్ఞానేశ్ కుమార్ కీలక సమావేశం నిర్వహించారు. ఎన్నికల తేదీల నిర్ణయంలో పండుగల తేదీలను కూడా పరిగణనలోకి తీసుకోవాలని రాజకీయ పార్టీలు కోరాయి. దీనిని పరిశీలిస్తామని సీఈసీ హామీ ఇచ్చారు. 2021 అసెంబ్లీ ఎన్నికల్లో డీఎంకే 133 స్థానాల్లో గెలుపొందింది. కాంగ్రెస్ 18 సీట్లు, పీఎంకే 5 సీట్లు, వీసీకే 4, ఇతరులు 8 స్థానాల్లో గెలుచుకున్నాయి. డీఎంకే నేతృత్వంలోని కూటమి మొత్తం 159 సీట్లు సాధించింది. ఎన్ డీఏ 75 సీట్లు గెలుచుకుంది, అందులో అన్నాడీఎంకే 66 స్థానాల్లో విజయం సాధించింది.

### గిరిజనుల మధ్య జనసేన ఆవిర్భావ దినోత్సవం
## ప్రజల సమస్యలు తెలుసుకున్న జనసేనాని


కాలినడకన పయనమైన పవన్‌కల్యాణ్ మార్గమధ్యలో పార్టీ ఆవిర్భావ దినోత్సవాన్ని నిర్వహించారు. ఓనూరు జంక్షన్ వద్ద పార్టీ పతాకాన్ని ఆవిష్కరించారు. పవన్ వెంట పౌరసరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్, అరకు పార్లమెంటు ఇంఛార్జి గంగులయ్య, నేతలు, పార్టీ కార్యకర్తలు ఉన్నారు. ఆ తర్వాత మార్గ మధ్యలో రోడ్డు పనులను పరిశీలించారు. నందిగరువు జంక్షన్, రోడ్డు, తాగునీటి గురించి స్థానికులు మాట్లాడారు, పిల్లలకు బ్యాగులు అందజేశారు. గిరిజనుల తాగునీటి వసతి సౌకర్యాలను స్వయంగా పరిశీలించారు. అల్లూరి జిల్లా నందిగరువులో పార్టీ పతాకాన్ని పవన్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా గిరిజన కళాకారుల థింసా నృత్యాన్ని పవన్‌కల్యాణ్ ఆస్వాదించారు. పవన్ సమక్షంలో పలువురు జనసేనలో చేరారు. వారికి జనసేన కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఓనూరులో అంగన్వాడీ సెంటర్‌ను సందర్శించి చిన్నారులతో ముచ్చటించారు. గర్భిణి స్త్రీలకు పౌష్టికాహారం అందించారు. "గత ప్రభుత్వం కనీసం



సమస్యలు కూడా విన్న పరిస్థితులు లేవు. మీరెవరూ నన్ను కలిసి రోడ్లు వేయాలని కోరలేదు. మీ కష్టాలు చూసే రహదారుల నిర్మాణానికి ఉపక్రమించా. సరైన రహదారి లేకుండా ఇబ్బంది పడుతుంటే చూసి తట్టుకోలేకపోయా. ఎవరికి ఏ సమస్య ఉన్నా నాతో పంచుకోండి. ప్రజల కష్టాలు విని పరిష్కరించేందుకు మీ ముందుకొచ్చా". -పవన్‌కల్యాణ్ శుభాకాంక్షలు తెలియజేసిన సీఎం చంద్రబాబు: జనసేన పార్టీ 13వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా పార్టీ అధ్యక్షులు, ఉపముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ కి ముఖ్యమంత్రి చంద్రబాబు శుభాకాంక్షలు తెలిపారు. రాష్ట్ర అభివృద్ధిలో, తెలుగు ప్రజల ఆకాంక్షలను నెరవేర్చడంలో జనసేన పోషిస్తున్న పాత్ర అభినందనీయమని కొనియాడారు. ప్రజలకు అండగా నిలుస్తూ వారి భవిష్యత్ కోసం పనిచేస్తున్న జనసైనికులకు, వీరమహిళలకు, నేతలకు సీఎం ఈ సందర్భంగా శుభాభినందనలను తెలిపారు మంత్రి లోకేశ్ విషెస్: జనసేన 13వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా మంత్రి నారా లోకేశ్ శుభాకాంక్షలు తెలిపారు. జనసేన ఏడు సిద్ధాంతాలతో ప్రజా జీవితాల్లో భాగం కావడం చాలా సంతోషమని మంత్రి అన్నారు. ఈ శుభ సందర్భంలో జనసేనాని పవనన్నకు, నేతలు, కార్యకర్తలకు లోకేశ్ హృదయపూర్వక అభినందనలను తెలియజేశారు.

## బ్లాక్ మార్కెటింగ్ చేస్తే కఠిన చర్యలు తప్పవు

హైదరాబాద్, మార్చి14: గ్యాస్ సిలిండర్ల సరఫరాలో ఏర్పడిన సమస్యలపై రాష్ట్ర పౌరసరఫరాల శాఖ మంత్రి ఎన్. ఉత్తమ్ కుమార్ రెడ్డి సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. రాష్ట్రంలో గృహ వినియోగ గ్యాస్ సిలిండర్లకు ఎలాంటి కొరత లేదని స్పష్టం చేశారు. అయితే కమర్షియల్ సిలిండర్ల సరఫరాలో కొంత ఇబ్బంది ఉన్నట్లు వెల్లడించారు. ఇవాళ ఎల్‌పీజీ డిస్ట్రిబ్యూటర్లు, ఆయిల్ కంపెనీల ప్రతినిధులతో సమావేశం నిర్వహించి పరిస్థితిని సమీక్షించినట్లు మంత్రి తెలిపారు. రాష్ట్రంలో గ్యాస్(గ్రా+) సరఫరాను పర్యవేక్షించేందుకు రాష్ట్ర స్థాయి, జిల్లా స్థాయి కమిటీలను ఏర్పాటు చేసినట్లు పేర్కొన్నారు. రాష్ట్రంలో ప్రస్తుతం మొత్తం 811 ఎల్‌పీజీ డిస్ట్రిబ్యూటర్లు ఉన్నారని మంత్రి తెలిపారు. రాష్ట్రవ్యాప్తంగా సుమారు 1.3 కోట్ల గ్యాస్ కనెక్షన్లు ఉండగా, అందులో 11 లక్షలు ఉజ్వల పథకం, 28 లక్షలు దీపం పథకం కింద ఉన్నాయని వెల్లడించారు. అదనంగా 7.5 లక్షల కమర్షియల్ కనెక్షన్లు కూడా ఉన్నాయని వెల్లడించారు. ప్రతి నెల రాష్ట్రంలో 58 లక్షల నుంచి 60 లక్షల వరకు గృహ వినియోగ గ్యాస్ సిలిండర్లు సరఫరా అవుతున్నాయని మంత్రి వివరించారు. ఇటీవల కొన్ని రోజులుగా ప్రజల్లో ఆందోళన కారణంగా బుకింగ్స్ రెట్టింపు అవుతున్నాయని తెలిపారు. అయినప్పటికీ గృహ వినియోగ సిలిండర్ల సరఫరాలో ఎలాంటి సమస్య లేదని స్పష్టం చేశారు. ప్రతిరోజూ సుమారు 2.5 లక్షల గ్యాస్ సిలిండర్లు సరఫరా జరుగుతున్నాయని తెలిపారు. గత రెండు రోజులుగా కూడా ఎక్కువగా గ్యాస్ సిలిండర్లు సరఫరా చేసినట్లు మంత్రి చెప్పారు. అయితే కమర్షియల్ సిలిండర్ల విషయంలో కొంత కొరత ఉన్నట్లు మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి తెలిపారు. రాష్ట్రంలో రోజుకు సుమారు 23 వేల కమర్షియల్ సిలిండర్లు అవసరం ఉండగా ప్రస్తుతం



6,200 మాత్రమే సరఫరా చేయగలుగుతున్నామని వెల్లడించారు. కేంద్ర ప్రభుత్వ మార్గదర్శకాల ప్రకారం కమర్షియల్ సిలిండర్ల సరఫరా 20 శాతం పరిమితిలోనే జరుగుతోందని చెప్పారు. గ్యాస్ సిలిండర్ల బ్లాక్ మార్కెటింగ్ చేస్తే కఠిన చర్యలు తీసుకుంటామని మంత్రి హెచ్చరించారు. ప్రజల సమస్యలను పరిష్కరించేందుకు సివిల్ సప్లయ్ భవన్‌లో ప్రత్యేక హెల్ప్‌లైన్ ఏర్పాటు చేసినట్లు తెలిపారు. గ్యాస్ సరఫరా సంబంధిత ఫిర్యాదుల కోసం 18004250033 నంబర్‌కు సంప్రదించాలని సూచించారు. కమర్షియల్ గ్యాస్ సిలిండర్ల సరఫరా సమస్యను త్వరగా పరిష్కరించేందుకు కేంద్ర ప్రభుత్వానికి ఇప్పటికే లేఖ రాసినట్లు మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి తెలిపారు. రాష్ట్రంలో గ్యాస్ సరఫరా వ్యవస్థను మరింత మెరుగుపర్చేందుకు చర్యలు తీసుకుంటున్నామని ఆయన చెప్పారు.

## దుపల్లి గేటు లో యువకుడి అనుమానాస్పద మృతి



ఎడపల్లి మార్చ్ 14 వార్త నిర్భయం :నిజామాబాద్ జిల్లాలో ఎడపల్లి మండలం పోచారం గ్రామ శివారు ప్రాంతంలో అనుమానాస్పద మృతి చోటుచేసుకుంది. రెంజల్ మండలం దూపల్లి గ్రామానికి చెందిన బాబుల గంగాధర్ (19) అనే యువకుడు పోచారం శివారు ప్రాంతంలోని దూపల్లి రైల్వే గేటు వద్ద గల బోరు బావి పక్కన మృతదేహంగా కనిపించాడు. స్థానికుల ద్వారా సమాచారం అందుకున్న పోలీసులు వెంటనే ఘటన స్థలానికి చేరుకొని పరిశీలించారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించినట్లు తెలుస్తోంది. ఈ ఘటనపై కేసు నమోదు చేసి యువకుడి మృతి పై వివిధ కోణాల్లో పోలీసులు దర్యాప్తు చేపట్టారు. ఈ ఘటనకు సంబంధించిన పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.

## రంజాన్ మాసం పూనస్కరింకొని చీరల పంపిణీ.



వరంగల్ ప్రతినిధి మర్చి 14 వార్త నిర్భయం: పవిత్ర రంజాన్ మాస ఫలాలను సద్వినియోగం చేసుకునేందుకు బిఆర్ఎస్ పార్టీ 18వ డివిజన్ లోని అబ్బనికుంట మైనార్టీ మహిళా ఉపాధ్యక్షురాలు రెహన బెగం ఆధ్వర్యంలో మున్సిపాలిటీ సాఫాయి ఉద్యోగులకు. చీరలను పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా వరంగల్ తూర్పు మాజీ శాసనసభ్యులు నన్నపునేని నరేందర్ పాల్గొన్నారు.. ఈ సందర్భంగా మాట్లాడుతూ. రంజాన్ మాసంలో పేదలకు సేవ చేయడం గొప్ప ప్రతిఫలాన్ని ఇస్తుందని అన్నారు. ఈకార్యక్రమంలో ఎం. రాణి. నిర్మల. సంధని. మాదెవి. తాంద్ర భాస్కర్. అరుణ్ .భాస్కర్. కొల్లూరు పృణిత్. ఎండీ యాసీన్ బైరి రాజు. ఇక్బాల్. సయ్యద్ అహ్మద్. ఎండీ మహమూద్ ఖయ్యూం. తదితరులు పాల్గొన్నారు.

# రేవల్లిలో 100% హాజరు.



రేవల్లి మార్చి 14 (వార్త నిర్భయం):వనపర్తి జిల్లా రేవల్లి మండల కేంద్రంలో గాజ పరీక్షలు విజయవంతంగా నిర్వహించబడ్డాయి. అధికారుల లెక్కల ప్రకారం 132 మంది బాలురు, 61 మంది బాలికలు కలిపి మొత్తం 193 మంది విద్యార్థులు హాజరై, ఒక్కరు కూడా గైర్హాజరు కాకుండా పరీక్షలు రాయడం విశేషం. ఉదయం నుంచి పరీక్ష కేంద్రం గేటు వద్ద అధికారులు విద్యార్థులను తనిఖీ చేసి, ఎలక్ట్రానిక్ వస్తువులు లేకుండా హాల్లోకి పంపారు. జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు పరీక్షా కేంద్రాల వద్ద 144 సెక్షన్ అమలు చేశారు, పోలీస్ బందోబస్తు, జిరాక్స్ సెంటర్ల మూసివేత వంటి కట్టుదిట్టమైన చర్యలు చేపట్టారు. విద్యార్థులు ఆందోళన లేకుండా ప్రశాంత వాతావరణంలో పరీక్షలు రాసేలా ఏర్పాట్లు చేశారు.

## నల్ల పోచమ్మ కృపతో భక్తులు ఆనందంగా ఉండాలి

### -గుమ్మడిదల మున్సిపల్ చైర్మన్ చిన్నపాపని కుమార్ గౌడ్



సంగారెడ్డి జిల్లా గుమ్మడిదల మండలం మార్చ్ 14 (వార్త నిర్భయం) నల్ల పోచమ్మ కృపతో భక్తులు ఎల్లప్పుడూ సుఖసంతోషాలతో ఉండాలని గుమ్మడిదల మున్సిపల్ చైర్మన్ చిన్నపాపని కుమార్ గౌడ్ తెలిపారు. గుమ్మడిదల పురపాలక సంఘం పరిధిలోని 1వ వార్డులో సీజీఆర్ ట్రస్ట్ ఆధ్వర్యంలో నిర్వహించిన నల్ల పోచమ్మ విగ్రహ ప్రతిష్ఠ జాతర మహోత్సవంలో శనివారం మున్సిపల్ చైర్మన్ కుమార్ గౌడ్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా మున్సిపల్ కమిషనర్ దశరథ్ తో కలిసి అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు.అనంతరం కుమార్ గౌడ్ మాట్లాడుతూ.. నల్ల పోచమ్మ ఆశీస్సులతో ప్రాంత ప్రజలు ఆరోగ్యంగా, ఆనందంగా ఉండాలని ఆకాంక్షించారు. గ్రామాల్లో సంప్ర దాయాలు, ఆచారాలను కాపాడుతూ ఇలాంటి ధార్మిక కార్యక్రమాలు నిర్వహించడం అభినంద నీయమని తెలిపారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ కత్తుల రమేష్, మాజీ సర్పంచ్ నర సింహా రెడ్డి, నాయకులు పొన్నాల శ్రీనివాస్ రెడ్డి, ఆలయ నిర్వాహకులు సికేజీ యువసేన సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రమాదకరం గా మారనున్న ట్రాన్స్ ఫార్మర్ ఏర్పాటు

జడ్చర్ల మార్చి 14 వార్త నిర్భయం



జడ్చర్ల మున్సిపాలిటీ పరిధిలోని 7 వ వార్డు లో బాదేపల్లి ఈద్గా ప్రక్కన ఇటివలే విద్యుత్ ట్రాన్స్ ఫార్మర్ ఏర్పాటు కు పనులు చేపట్టారు.ఈ నేపథ్యంలో అట్టి స్దలంలో ట్రాన్స్ ఫార్మర్ ఏర్పాటు చిన్న పిల్లలకు ప్రమాదకరంగా మారుతుందని బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకుడు మహ్మద్ అజహర్ ఆందోళన వ్యక్తం చేశారు.కాబట్టి దినిని మరోచోట ఏర్పాటు చేయాలని కోరారు విద్యుత్ శాఖ అధికారులు స్పందించాలని ఇప్పటికైనా నిర్లక్ష్యం చెయ్యకుండా చర్యలు తీసుకోవాలని బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకుడు అజహర్ అన్నారు.గతంలో జడ్చర్ల పట్టణంలోని సరస్వతి నగర్ లో కూడా విద్యుత్ శాఖ అధికారులు ట్రాన్స్ ఫార్మర్ కు చుట్టుపక్కల కంచె ఏర్పాటు చేయకపోవడంతో ఓ బాలుర మరణానికి కారణం అయిందని గుర్తు చేశారు.వేంటనే వేరే స్థలంలో ట్రాన్స్ ఫార్మర్ ఏర్పాటు చేయాలని కోరారు.ప్రజలకు ఇబ్బందులు కలగకుండా అధికారులు ఏర్పాట్లు చేయాలని పేర్కొన్నారు.

# సర్దార్ వల్లభాయ్ పటేల్‌కు ఆర్ఎస్ఎస్,బీజేపీతో సంబంధం ఏమిటి...?

హైదరాబాద్ మార్చి 14 (వార్త నిర్భయం)

సమాజం ఏదైనా ఒక మార్గాన్ని అనుసరించే ముందు,దానికున్న నిబద్దత ఏమిటి? అందులో దాగివున్న మూల సిద్ధాంతం ఏమిటి? దానిని నడిపించే వ్యక్తుల నేపథ్యం ఏమిటి? ఆ మార్గానికి ఉన్న చారిత్రక వాస్తవ ఆధారాలు ఏమిటి? అందులో దాగిఉన్న రాజకీయ వ్యూహం ఏమిటి? దేని కోసం,ఎవరిని ఏమర్చడానికి అవాస్తవలను వాస్తవాలుగా ప్రచారం చేస్తున్నారనే విజ్ఞత దేశంలోని ప్రతి పౌరుడు ప్రదర్శించాలి. లేదంటే నిజం గడప దాటే లోపే అబద్ధం ప్రపంచాన్ని చుట్టేసి వస్తుంది.ఇక అసలు విషయానికొస్తే ఇటీవల కాలంలో రాష్ట్రీయ స్వయం సేవక్ సంఘ్ (ఆర్ఎస్ఎస్) ,భారతీయ జనతా పార్టీ (బీజేపీ),వాటి అను బంధం సంస్థలు సర్దార్ వల్లభాయ్ పటేల్,ఛత్రపతి శివాజీ మహారాజ్,అల్లూరి సీతారామరాజు వంటివారిని తమ భుజాలపై బలంగా మోస్తూ,వారికి తామే నిజమైన వారసులం అనే విధంగా ప్రచారం చేస్తున్నారు.దేశంలో చాలామంది ప్రజలు ఆ ప్రచారం నిజమనే భ్రమలో ఉన్నారు.మరి ఇందులో వాస్తవమెంత? చరిత్ర ఏం చెబుతుంది.అనే వాస్తవ విషయాలు ప్రజలకు తెలియాలి. లేదంటే అవస్తవాలు అలవోకగా సమాజాన్ని విచ్చిన్నం చేసేస్తాయి.

### సర్దార్ వల్లభాయ్ పటేల్ నేపథ్యం ఏమిటి?

భారత స్వాతంత్ర్య సమరంలో కీలక వ్యక్తి,దేశ ఏకీకరణకు "ఐరన్ మ్యాన్" గా ప్రసిద్ధి చెందిన కాంగ్రెస్ నాయకుడు.ఆయన ఆర్ఎస్ఎస్ (రాష్ట్రీయ స్వయం సేవక్ సంఘ్) మరియు దాని రాజకీయ వారసత్వ బీజేపీతో ఏ సంబంధం లేదు.అయినా ఎందుకు బీజేపీ-ఆర్ఎస్ఎస్ వర్గాలు సర్దార్ పటేల్‌ను ఛత్రపతి శివాజీ మహారాజ్,అల్లూరి సీతారామరాజు వంటి జాతి హీరోలను భుజాలపై మోస్తున్నారు.ర్యాలీలు,పోస్టర్లు,విగ్రహాలు,జయంతి,వర్ధంతి కార్యక్రమాల్లో వారి చిత్రాలను భుజాలపై మోసి ప్రదర్శించడం దేనికి? దీని వెనుక దాగి ఉన్న "రహస్యం" ఏమిటి? ఈ అంశాలపై చరిత్రాత్మక వాస్తవాలు,పటేల్ రాసిన సొంత లేఖలు,ఆధునిక రాజకీయ సందర్భం ఆధారంగా పరిశీలిస్తే... ఇది ఎలాంటి "రహస్యం" కాదని, స్పష్టమైన రాజకీయ వ్యూహంగా కనిపిస్తుంది.

### సర్దార్ పటేల్ ఎవరు?

1875 లో గుజరాత్‌లో జన్మించిన వల్లభాయ్ పటేల్ బారిస్టర్,1917లో కాంగ్రెస్‌లో చేరి బర్డోలీ సత్యాగ్రహం (1928) ద్వారా "సర్దార్" బిరుదు పొందారు.1947-1950లో ఉప ప్రధాని,హోంమంత్రిగా దేశానికి సేవలందించి,565 సంస్థానాలను భారతదేశంలో విలీనం చేశారు. గాంధీజీ సన్నిహితుడు,కానీ, నెహ్రూతో కొన్ని విభేదాలు (కాశ్మీర్,చైనా,సోషలిజం) ఉన్నాయి.1946లో కాంగ్రెస్ అధ్యక్ష ఎన్నికల్లో పటేల్‌కు ఎక్కువ ఓట్లు వచ్చాయి,కానీ, గాంధీ సూచనపై నెహ్రూకు ఇచ్చి తప్పుకున్నారు.ఇది బీజేపీ ఇప్పుడు ఎక్కువగా ఉపయోగించే అస్త్రం.ఇక పటేల్ మరియు ఆర్ఎస్ఎస్ గురించి చెప్పాలంటే ఆర్ఎస్ఎస్ ను 1925లో హెడ్గెవార్ స్థాపించారు. స్వాతంత్ర్య సమరంలో అధికారికంగా పాల్గొనలేదు,క్విట్ ఇండియా కదలికను కూడా దూరం నుంచి చూశారు.1948 జనవరి 30న గాంధీజీ నాథూరాం గాడ్సే (హిందూ మహాసభతో సంబంధం)హత్య చేసిన తర్వాత హోంమంత్రిగా ఉన్న పటేల్ 1948 ఫిబ్రవరి 4న ఆర్ఎస్ఎస్‌ను నిషేధించడం చరిత్రాత్మక వాస్తవం.ఈ సందర్భంగా పటేల్ లేఖ రాశారు."హిందూ సమాజాన్ని సంఘటితం చేయడం వేరు.కానీ,నిర్దోషులైన మహిళలు,పిల్లలపై ప్రతీకారం తీర్చుకోవడం వేరు,వారి ప్రసంగాలు కమ్యూనల్ పాయిజన్‌తో నిండి ఉన్నాయి. దీని ఫలితంగా గాంధీజీ ప్రాణాలు కోల్పోయారు.హత్య తర్వాత ఆర్ఎస్ఎస్ వారు మధురాలు పంచుకున్నారు.ఆనాటి ఆర్ఎస్ఎస్ సర్‌సంఘచాలక్ గోల్వాల్కర్‌కు పటేల్ రాసిన లేఖలో ఆర్ఎస్ఎస్ కార్యకలాపాలు ప్రభుత్వం, రాజ్యం ఉనికికి బెదిరింపుగా ఉన్నాయి. వారు కాంగ్రెస్‌ను వ్యతిరేకించి విషం వ్యాప్తి చేశారు. హిందూ మహాసభ లీడర్ శ్యామా ప్రసాద్ ముఖర్జీకి కూడా ఇదే విధంగా రాశారు.ఆర్ఎస్ఎస్ నేరుగా హత్యలో పాల్గొనలేదని పటేల్ స్వయంగా చెప్పినా,వారి కమ్యూనల్ వాతావరణం కారణమని బలంగా విమర్శించారు.

### షరతులతో బ్యాన్ ఎత్తివేత

1949 జూలై 11న బ్యాన్ ఎత్తివేశారు.ఆర్ఎస్ఎస్ రాజ్యాంగం బంద్ చేసి,భారత రాజ్యాంగానికి,జాతీయ జెండాకు విధేయత చూపించి,రహస్య కార్యకలాపాలు,హింస వదిలి, ప్రజాస్వామ్య ఎన్నికలు,పిల్లల చేరికకు తల్లిదండ్రుల అనుమతి ఇవ్వాలని పటేల్ షరతు పెట్టారు.గోల్వాల్కర్ ఆమోదించాకనే బ్యాన్ తొలగించారు.ఆ సందర్భంగా "మీరు రాజ్యాంగాన్ని గౌరవించండి,జెండాకు విధేయులు కండి,రహస్యం వదలండి.అప్పుడు మీరు స్నేహితులో శత్రువులో అని చూస్తామని పటేల్ స్పష్టంగా చెప్పారు.అయినా బీజేపీ, ఆర్ఎస్ఎస్ ఇప్పుడు ఎందుకు పటేల్‌ను గౌరవిస్తున్నారు? అంటే ఆర్ఎస్ఎస్ వర్గాలు పటేల్‌ను "హిందూ ఐక్యతకు, జాతీయ సేవకు గార్డియన్"గా చూపిస్తారు. వారి వాదన పటేల్ ఆర్ఎస్ఎస్ సేవలను (పార్టిషన్ సమయంలో రిలీఫ్ క్యాంపులు) గుర్తించారని, "దండతో కొట్టకూడదు,ప్రేమతో గెలవాలి"అని లక్నో స్పీచ్‌లో చెప్పారని,బ్యాన్ తాత్కాలికం, విచారణ కోసం మాత్రమేనని అన్నారని వాదిస్తారు.అందుకే 2018 లో మోదీ సర్కారు "స్టాచ్యూ ఆఫ్ యూనిటీ" నిర్మించి,అక్టోబర్ 31న "రాష్ట్రీయ ఏకతా దివస్"గా జరుపుతున్నారు.బీజేపీ వాదన ఏమిటంటే..పటేల్,నెహ్రూ కంటే "హిందూ రాజ్య" స్థాపనకు దగ్గర అని,కాశ్మీర్,ఏకరూప సివిల్ కోడ్ వంటి అంశాల్లో దృఢంగా కనిపిస్తారని,కాంగ్రెస్ పటేల్‌ను నెహ్రూ కుటుంబం కోసం నిర్లక్ష్యం చేసిందని విమర్శలు చేస్తారు. కానీ,కాంగ్రెస్ పార్టీ,చరిత్రకారులు ఇది"అప్రాప్రియేషన్" (అపహరణ) అంటారు.పటేల్ ఆర్ఎస్ఎస్‌ను బ్యాన్ చేసి,"కమ్యూనల్ పాయిజన్" అని విమర్శించిన తర్వాత ఇప్పుడు గౌరవించడమే పరస్పర వైరుధ్యంగా చూడాలి.

### ఛత్రపతి శివాజీ,అల్లూరి సీతారామరాజు ఎందుకు?

ఛత్రపతి శివాజీని ఆర్ఎస్ఎస్ స్థాపకుడు హెడ్గెవార్ "హిందూ సామ్రాజ్య నిర్మాత"గా చూశారు. మొఘల్ వ్యతిరేక పోరాటంలో హిందుత్వ చిహ్నంగా చూపిస్తూ శివాజీ జయంతి,వర్ధంతులు జరుపుతూ ఆర్ఎస్ఎస్-బీజేపీ ర్యాలీలు,ప్రదర్శన చేసి,తమ వారసత్వంగా చూపే ప్రయత్నం చేస్తున్నారు.వాస్తవానికి శివాజీకి హిందూ సంస్థలకు ఎలాంటి సంబంధం లేదని చరిత్ర చెబుతుంది.ఇక అల్లూరి సీతారామరాజు (1897-1924) ఆంధ్ర తెగల పోరాటానికి (రంపా తిరుగుబాటు) నాయకత్వం వహించి,బ్రిటిష్ పాలనకు వ్యతిరేకంగా గెరిల్లా పోరాటం చేసిన యోధుడు.గాంధీ చేస్తున్న అహింసా ఉద్యమ ప్రభావంతో ఆయన ఆయుధ పోరాటం ఎంచుకున్నారు.బీజేపీ ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ లో తమ ఉనికిని చాటుకునే క్రమంలో ఆయన జయంతి సందర్భంగా నివాళులు అర్పిస్తుంది.2022లో మోదీ ఆయన 30 అడుగుల విగ్రహం కూడా ఆవిష్కరించారు.దక్షిణ భారతదేశంలో (ముఖ్యంగా ఆంధ్ర-తెలంగాణ) బీజేపీ విస్తరణ కోసం స్థానిక పోరాట యోధుల వారసత్వాన్ని హైజాక్ చేసిర్యాలీలు,జయంతి కార్యక్రమాల్లో పెద్ద పోస్టర్లు/చిత్రాలు భుజాలపై మోసి ప్రదర్శించడం సాధారణ రాజకీయ సంప్రదాయంగా వస్తుంది.బీజేపీ-ఆర్ఎస్ఎస్ ఇలాంటి యోధుల వారసత్వాన్ని తమ హక్కుగా చూపించడం ద్వారా "అందరు జాతీయవాదులు మావారు" అనే సందేశం ఇస్తున్నారు. మహారాష్ట్రలో శివాజీ,ఆంధ్రాలో అల్లూరి,పాన్-ఇండియాలో పటేల్ ను అనుసరించడం రీజినల్ అప్పీల్ గా చూపిస్తారు.



### దీని వెనుక ఉన్న "రహస్యం" రాజకీయ వ్యూహమే

బీజేపీ-ఆర్ఎస్ఎస్ వీరిని తమ వారసత్వంగా చూపడంలో ఎలాంటి రహస్యం లేదు.కేవలం స్పష్టమైన రాజకీయ వ్యూహం మాత్రమే ఉంది.ఆర్ఎస్ఎస్ స్వాతంత్ర్య సమరంలో అధికారికంగా పాల్గొనలేదని విమర్శలు ఎదుర్కొంటుంది. కాంగ్రెస్‌కు స్వాతంత్ర్య హీరోల లెగసీ ఉంది.బీజేపీ దాన్ని క్లెయిమ్ చేసి,నిజమైన జాతీయవాదం మా వద్దే ఉందని,కాంగ్రెస్ సెక్యులర్‌గా నటిస్తూ మోసం చేసిందని చూపిస్తుంది.నెహ్రూ వ్యతిరేక నెరేటివ్ బలపరచడం,పటేల్‌ను "బాధితుడు"గా చూపడం ద్వారా దేశ వ్యాప్తంగా విస్తరణ చేస్తుంటే, దక్షిణ భారత విస్తరణలో భాగంగా ఆంధ్రాలో అల్లూరి ద్వారా వివిధ తెగలను, యువతను ఆకర్షించడం జరుగుతుంది.ఇక హిందుత్వ ఐక్యత పేరుతో శివాజీని (హిందూ రెసిస్టెన్స్),అల్లూరి (రీజినల్),పటేల్ (ఏకీకరణ) కలిపి "హిందూరాష్ట్ర" నెరేటివ్‌కు మద్దతు కూడగట్టే విధానాన్ని ఆర్ఎస్ఎస్ వర్గాలు "ప్రాగ్మాటిక్ అవగాహన" అంటుంటే, విమర్శకులు "చరిత్రను మార్చడం" అంటున్నారు.పటేల్ సొంత మాటలు (బ్యాన్ లేఖలు) ఆయన విధానాన్ని స్పష్టం చేస్తున్నాయి.ఆయన రాజ్యాంగ విధేయత,సెక్యులర్ ఐక్యతను కోరుకున్నారు.అందుకే ప్రజలకు తెలియాల్సింది ఏమిటంటే.. .దేశ ప్రజలు చరిత్రను ఆధారాలతో (పటేల్ లేఖలు, అధికారిక రికార్డులు) అర్థంచేసుకోవాలి.బీజేపీ-ఆర్ఎస్ఎస్ పటేల్‌ను భుజాలపై మోయడం రాజకీయ వ్యూహం,లెగసీ అపహరణ, ఎన్నికల అప్పీల్,హిందుత్వ నెరేటివ్ బలపరచడంగా చూడాలి. ఇది గాంధీ,నెహ్రూ, పటేల్ ఆదర్శాలను ఏమార్చే ప్రయత్నమా కాదా అనేది ప్రజలు అలోచించాలి.చరిత్రను రక్షించడం ప్రజాస్వామ్య పౌరుల బాధ్యత,అందుకోసం ఎవరు ఏం చెప్పినా గుడ్డిగా నమ్మకుండా, దానికి ఆధారాలు వెతకండి, చదవండి, స్వతంత్రంగా ఆలోచించండి.దేశ ఏకత్వం నిజమైనది కావా లంటేకేవలం వాస్తవాలను మాత్రమే విశ్వసించాలి, ఆచరించాలి

# కారల్ మార్క్స్ స్ఫూర్తితో సమ సమాజ స్థాపనకై పోరాడుదాం!

### కారల్ మార్క్స్ 143వ వర్ధంతి..తోట జీవన్న,

### జిల్లా కార్యదర్శి, సిపిఐ (ఎమ్ ఎల్) రెడ్ స్టార్




పార్వతీపురం మన్యం జిల్లా మార్చి 14 (వార్త నిర్భయం) విశ్వ విఖ్యాత ఆర్థికవేత్త, శాస్త్రవేత్త, తత్వవేత్త, రాజనీతిజ్ఞుడు, మహా మహోపా ధ్యాయుడు అని సిపిఐ (ఎమ్ ఎల్) రెడ్ స్టార్ జిల్లా పార్టీ జిల్లా కార్యదర్శి తోట జీవన్న అన్నారు,,, కారల్ మార్క్స్ 143వ వర్ధంతి సభను జిల్లా పార్టీ కార్యాలయంలో జిల్లా కార్యవర్గ సభ్యులు బిడ్డకు రమణ మూర్తి అధ్యక్షతన జరిగింది ఈ సందర్భంగా మాట్లాడుతూ,,, గడచిన సహస్రాబ్దిలో ప్రపంచాన్ని ప్రభావితం చేసిన వారిలో ప్రథముడుగా గుర్తించబడ్డ విశ్వ మానవుడు కారల్ మార్క్స్ వర్ధంతిని నేడు జరుపుకుంటు న్నాము. ప్రస్తుత ప్రపంచం ఎదుర్కొంటున్న తీవ్రమైన సమస్యలకు మార్క్సిజం కోణంలో కారణాలను అన్వేషించాలి. మార్క్సిజం అనే శాస్త్రాన్ని పిడివాదంగా పరిగణించకుండా నిరంతరం మెరుగులు దిద్దుకునే, సైద్ధాంతిక ప్రక్రియగా అర్థం చేసుకోవాలి. ఎందు కంటే 'నిర్దిష్ట పరిస్థితులను నిర్దిష్టంగా అధ్యయనం చేయడం'పై మార్క్సి జం ఆధారపడి ఉన్నది కనుక.మార్క్సిజాన్ని సృజనాత్మ కంగా తన కాలమాన పరిస్థితులకు అన్వయించిన లెనిన్ పెట్టుబడిదారీ విధానపు అత్యున్నత దశగా 'సామ్రాజ్యవాదం' అని విశ్లేషణాత్మకంగా రుజువు చేశారు. కార్ల్ మార్క్స్ తన కాలంలోనే భారతదేశంలో ఆంగ్లేయుల వలస పాలనపై వ్యాఖ్యానిస్తూ "బ్రిటిష్ ధనస్వామ్యం మాటలకందని క్రౌర్యం, అంతులేని తన దోపిడీ పద్ధతుల ద్వారా భారతీయులను, ఆ దేశ వనరులను దోపిడీచేసి ప్రపంచంలో బలమైన ఆర్థిక శక్తిగా ఎదిగింది" అని అన్నారు. 20వ శతాబ్దంలో ప్రపంచ పెట్టుబడి దారీ విధానం కోట్లాది ప్రజల ప్రాణాలను తీసిన రెండు ప్రపంచ యుద్ధాలకు కారణమైంది. అణ్వాయుధ పోటీలోకి ప్రపంచాన్ని అది నెట్టింది. నేటికీ అది స్వతంత్ర దేశాల ఆంతరంగిక వ్యవహారాల్లో జోక్యం చేసుకుంటూ అనేక కుట్రలకు, యుద్ధాలకు పాల్పడుతున్నది. 1989 అనంతరం సోవియట్ పతనమైన తర్వాత భూమ్మీద ఏకధృవ ప్రపంచం ఏర్పడింది. అమెరికా నాయకత్వంలోని సామ్రాజ్యవాద దేశాలు గత 25 ఏళ్ళుగా ప్రపంచాన్ని రాజకీయ, సైనిక, ఆర్థిక ఆధిపత్యంతో పెత్తనం చేస్తున్నాయి.అయినా సరే మార్క్స్ చెప్పినట్టుగా "పెట్టుబడి అతి కొద్దిమంది చేతుల్లో పోగుబడి, సంపద కేంద్రీకరించబడడానికి దారితీస్తుంది. మరోవైపు కోట్ల మంది ప్రజా బాహుళ్యం చేతిలో కొనుగోలు శక్తి క్షీణిస్తుంది. ఉత్పత్తి సామాజికంగా జరిగినా ఉత్పత్తి, సహజ వనరులపై కొద్దిమంది వ్యక్తులకే ఆధిపత్యం ఉండటం అనే పెట్టుబడిదారీ వ్యవస్థ పునాదిలోనే సంక్షోభం ఉంటుంది." ఉపాధిరహిత, ఉపాధిని దెబ్బతీసే అభివృద్ధి నమూనా వల్ల కొత్త ఉపాధి అవకాశాలు క్షీణించడంతోపాటు, కోట్లాది ప్రజలు జీవనాధారం కోల్పోవడం, స్థిరత్వం, భద్రత లేని కాంట్రాక్టు, ఔట్‌సోర్సింగ్ పద్ధతుల్లోనే పరిమితంగానైనా ఉపాధి వెతుక్కోవల్సి రావడం నేడు చూస్తున్నాం.....ప్రపంచ సంపదపై ఆక్స్‌ఫాం నివేదిక ప్రకారం ఒక్క శాతం వారి వద్దనే ప్రపంచంలోని సగం సంపద పోగుబడింది. నేటి ప్రపంచీకరణ, ఆర్థిక యుద్ధాల విధానాల ద్వారా ప్రస్తుత నూతన రూపం సంతరించుకున్న పెట్టుబడిదారీ వ్యవస్థ అత్యంత అధ్వాన్నమైన అసమానతలను సృష్టించింది. ఇందుకు మార్క్స్ చెప్పినట్లు "మేధో, శారీరక శ్రమలను దోచుకొని పెట్టుబడిని గుట్టలుగా పోగు చేసుకోవడం అనే సాధారణంగా జరిగే ప్రక్రియ ఒక కారణం." కాగా నేడు అదనంగా బలవంతంగా, నిలువు దోపిడీ ద్వారా కొల్లగొట్టడం అనే రెండవ ప్రక్రియ తోడైంది. ఉదాహరణకు ప్రభుత్వరంగ సంస్థలుగా ఉన్న ప్రజల ఆస్తులను, జాతి సంపదగా ఉండాల్సిన సహజ వనరులను లూటీ చేయడం, గనులు, భూములు, అడవులు, నదులు, సముద్రాలు, ఇంధనం లాంటి అన్నింటినీ కొద్ది కుటుంబాల వారే లూటీ చేయడం, కార్పొరేట్, గుత్త సంస్థల అపరిమితమైన, అనుచితమైన లూటీకి అడ్డంకిగా ఉన్న లాభాలతో నడుస్తున్న ప్రభుత్వరంగ సంస్థలున్న ఇనుము-ఉక్కు, చమురు, సహజవాయువు, బొగ్గు, బ్యాంకులు, ఇన్సూరెన్స్, ఓడ రేవులు, రవాణా, విద్యుత్, కమ్యూనికేషన్స్ ఇంకా అనేక రంగాలను కారుచౌకగా లేదా ఉచితంగా కొట్టేయడం నయా ఉదారవాద ఆర్థిక విధానాలు అనే క్రూరమైన ముసుగులో యథేచ్ఛగా నడుస్తున్నది. పర్యావరణ విధ్వంసం భావి తరాలకు ప్రమాదంగా మారింది. ఉరకలు వేస్తున్న అవినీతి, లంచగొండితనం పెద్ద ఎత్తున నైతిక విలువలు దిగజారే పరిస్థితిని సృష్టించి ప్రజాస్వామ్య మనుగడ ప్రమాదంలో పడింది. భూమి మీద అత్యధిక జనాభాపై వినాశనాన్ని రుద్దుతున్న ప్రపంచంలో మనం బతుకుతున్నాం. ప్రకృతిని, పర్యావరణాన్ని నిర్దాక్షిణ్యంగా నాశనం చేస్తూ అంతులేని లాభాపేక్ష కోసం మానవాళి మనుగడకే తీవ్రమైన ప్రమాదాన్ని ప్రపంచీకరణ దశ తెచ్చిపెట్టింది. గ్లోబల్ వార్మింగ్ (వాతావరణం వేడెక్కడం) భారాలను, అలాగే గ్రీన్‌హౌస్ వాయువుల భారాన్ని వర్ధమాన దేశాలపై నెట్టడానికి ధనిక దేశాలు బరితెగించాయి. అందుకే పెట్టుబడిదారీ విధానాన్ని, అంతులేని లాభాపేక్షను వ్యతిరేకించి పోరాడుతూనే, మాన వత్వం కోసం, పర్యావరణం కోసం పోరాడటం కూడా వామపక్ష రాజకీయాలలో భాగంగానే ఆయా శక్తులను, సంస్థలను కలుపుకుపోవాల్సి ఉంది. అందుకే మార్క్స్ క్యాపిటల్ గ్రంథంలో "పెట్టుబడి నఖశిఖ పర్యంతం రక్తం, చెమటతో నిండి ఉంటుంది" అని వ్యాఖ్యానించారు. గత రెండు దశాబ్దాలుగా ఆయా దేశాల్లో వనరులను కొల్ల గొట్టడానికి సామ్రాజ్యవాదులు అనేక దేశాలపై యుద్ధాలు చేశారు. అమెరికా-నాటో జోక్యం ఆఫ్ఘనిస్తాన్, ఇరాక్, సిరియా, లిబియాలలో విధ్వంసకర ప్రభావాలకు దారి తీసింది. గతంలో తాలిబాన్లను పెంచి పోషించినట్లే లిబియాలో గడాఫీకి వ్యతి రేకంగానూ, ఇరాక్‌పై దురాక్రమణ చేయడంలోనూ, ఇస్లామిక్ తీవ్రవాదులకు మద్దతు ఇచ్చింది అమెరికా. సిరియాలో అమెరికా, దాని మిత్ర దేశాలైన సౌదీ అరేబియా, టర్కీ, కతార్‌లతో కలిసి తీవ్రవాదులకు మద్దతు ఇవ్వడంతో ఐఎస్ఐఎస్ లాంటి శక్తుల ఆవిర్భావానికి పరిస్థితులను సృష్టించింది. మళ్ళీ ఉగ్రవాదంపై యుద్ధం పేరుతో అమెరికా-నాటో దేశాలే బాంబుదాడులను చేస్తూ అమాయక పౌరులను లక్షల సంఖ్యలో హతమారుస్తున్నారు. సామ్రాజ్యవాద దేశాలు తమ దేశ సంక్షోభ భారాలను తమ దేశ పౌరులపైనా, అంతకంటే ఎక్కువగా వర్ధమాన దేశాల ప్రజలందరిపైనా నెడుతున్నాయి. ఇంటర్నెట్, టెలికమ్యూని కేషన్స్‌ను ట్యాప్ చేస్తూ దేశాలు, ప్రభుత్వాలు, సంస్థలు, వ్యక్తులపై గూఢచర్యానికి అమెరికా ప్రపంచ నిఘా వ్యవస్థను ఏర్పాటు చేసింది. ఇది దేశాల జాతీయ సార్వభౌమత్వాన్ని నేరుగా ప్రమాదంలో పడవేయడం, వ్యక్తుల ప్రాథమిక హక్కులను కాలరాయడమేనని ఈ కార్యక్రమం లో జిల్లా పార్టీ కార్యవర్గ సభ్యులు గరుగుబిల్లి సూరయ్య, సురేష్ రాజేష్ తదితరులు పాల్గొన్నారు......

# ధాన్యం దుర్వినియోగం చేస్తే మిల్లర్లపై కఠిన చర్యలు తప్పవు.

**రైస్ మిల్లర్లు ప్రభుత్వ నిబంధనలు ఖచ్చితంగా పాటించాలి.**

**ధాన్యం దుర్వినియోగం, అక్రమ నిల్వలపై చర్యలు తప్పవు.**

**పెండింగ్ కేసులపై వేగవంతమైన దర్యాప్తు చేయాలి.**

**పడ్డీ పెండింగ్ కేసులపై ఎస్పీ సమీక్ష సమావేశం.**

**జిల్లా ఎస్పీ సునీత రెడ్డి**

వనపర్తి ప్రతినిధి మార్చి-14: వార్త నిర్భయం

రైతులు కష్టపడి పండించిన ధాన్యం ప్రభుత్వం రైసు మిల్లులకు అప్పగించిన తరువాత దానిపై ఏ విధమైన అక్రమాలు, నిర్లక్ష్యం లేదా దుర్వినియోగం జరిగిన తీవ్రంగా పరిగణిస్తామని మిల్లర్లపై కఠిన చర్యలు తప్పవని ఈ సందర్భంగా హెచ్చరించారు వనపర్తి జిల్లా పోలీసు కార్యాలయంలోని సమావేశ భవనంలో శనివారం జిల్లా ఎస్పీ, జిల్లా పరిధిలోని సి ఎం ఆర్ పడ్డీ పెండింగ్ కేసులపై పోలీసు అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. పెండింగ్‌లో ఉన్న సిఎంఆర్ పడ్డీ కేసులను వేగవంతంగా విచారించి త్వరితగతిన పూర్తిచేయాలని సంబంధిత పోలీసు అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. ప్రభుత్వ విధానాలను ఉల్లంఘిస్తూ రైతుల ధాన్యాన్ని దుర్వినియోగం చేసే రైస్ మిల్లులపై కఠిన చట్టపరమైన చర్యలు తీసుకోవాలని సంబందిత పోలీసు అధికారులకు ఎస్పీ గారు స్పష్టమైన ఆదేశాలు జారిచేశారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ.. రైతుల నుండి ప్రభుత్వం కొనుగోలు చేసిన ధాన్యాన్ని రైస్ మిల్లర్లు దుర్వినియోగం చేయడం, నిల్వలు దాచిపెట్టడం లేదా ప్రభుత్వానికి ఇవ్వాల్సిన బియ్యాన్ని ఇవ్వకుండా ఆలస్యం చేయడం వంటి చర్యలను తీవ్రంగా పరిగణిస్తున్నామని రైతులు కష్టపడి పండించిన ధాన్యం ప్రభుత్వానికి అప్పగించబడిన తర్వాత దానిని దుర్వినియోగం చేయడం లేదా నిల్వలు దాచిపెట్టడం వంటి చర్యలు చాలా తీవ్రమైన నేరాలు. ప్రభుత్వ ధాన్యాన్ని దుర్వినియోగం చేసే రైస్ మిల్లర్లపై చట్టం ప్రకారం కఠిన చర్యలు తీసుకోవడంలో ఎలాంటి వెనుకంజ ఉండదు. నిబంధనలు ఉల్లంఘించే వారికపై చట్టపరమైన కఠిన చర్యలు



తప్పవు. ప్రభుత్వ నిబంధనలు తప్పనిసరిగా పాటిస్తూ సమయానికి బియ్యం అప్పగించడం రైస్ మిల్లుల బాధ్యత. నిబంధనలు ఉల్లంఘిస్తూ రైతుల ధాన్యాన్ని దుర్వినియోగం చేసే వారికి చట్టం ముందు తప్పించుకునే అవకాశం ఉండదని ఎస్పీ గారు స్పష్టం చేశారు. ఈ సమీక్ష సమావేశంలో వనపర్తి డిఎస్పీ, వెంకటేశ్వరరావు, డిసిఆర్బీ డిఎస్పీ, బాలాజీ, వనపర్తి సీఐ, రత్నం, కొత్తకోట సీఐ, రాంబాబు, జిల్లాలోని ఎస్సైలు తదితరులు ఉన్నారు.

# వర్గ రహిత సమాజాన్ని నిర్మించేది మార్క్సిజమే.

**కార్ల్ మార్క్స్ 143వ వర్ధంతి సభలో సీపీఐ(ఎం.ఎల్) మాస్ లైన్ రాష్ట్ర కార్యదర్శి పోటు రంగారావు.**

సూర్యాపేట బ్యూరో మార్చి 14 (వార్త నిర్భయం) ప్రపంచ మానవాళి విముక్తి ప్రదాత, దోపిడీ నిర్మూలన సిద్ధాంతకర్త, పెట్టుబడి లోగుట్టుని వెలికి తీసిన మహనీయుడు , దోపిడీ నుండి కార్మిక వర్గం విముక్తి చెందాలంటే పెట్టుబడిదారీ వ్యవస్థ రద్దు అవ్వాలని, సోషలిస్ట్ సమాజం ను నిర్మించాలని , చెప్పిన మహోదాత్త సిద్ధాంతకర్త కార్ల మార్క్స్ 143వ వర్ధంతిని సూర్యాపేట పట్టణంలో నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా ముఖ్య వక్తగా లిసిపిఐ (ఎంఎల్ )మాస్ లైన్ పార్టీ రాష్ట్ర కార్యదర్శి కామ్రేడ్ పోటు రంగారావు, సూర్యాపేట జిల్లా కార్యదర్శి శివకుమార్ లు మాట్లాడుతూ కార్ల్ మార్క్స్ మానవ శ్రమ సృష్టించిన సంపదకు శ్రమే కారణమని, ఉత్పత్తి సాధనాలు ఎవరి చేతుల్లో ఉండదు ఉన్నాయో వారే అదనపు విలువని లాభాల పేరుతో అనుభవిస్తున్నారని , కార్మిక వర్గం శ్రమజీవులుగా ,దోపిడీకి గురయ్యే వారుగా మిగిలిపోయారని ఆవేదన వ్యక్తం చేశారు. సంపద సృష్టికి కారణం శ్రమజీవులే అన్నారు. శ్రమ దోపిడీ విముక్తి సిద్ధాంతాన్ని మార్క్స్ తన పెట్టుబడి గ్రంథం ద్వారా అదనపు విలువ సిద్ధాంతాన్ని సమాజం ముందు పెట్టారన్నారు. కాబట్టి వర్గ సమాజంలో దోపిడీ రహిత సమాజం కోసం కార్మిక వర్గం పోరాడాల్సి ఉంటుందని, సమానత్వ సమాజం కోసం కార్మిక వర్గ పోరాటాలు ఉత్తేజవంతంగా నిర్వహించాల్సి ఉంటుందన్నారు. సిద్ధాంతాన్ని నేర్చుకోవడం, దానికి అనుగుణమైన ఆచరణాత్మక పోరాటాలు నిర్వహించడం కార్మిక సంఘాల బాధ్యత అని అన్నారు. కార్మిక వర్గ నాయకత్వాన పెట్టుబడిదారీ వ్యతిరేక పోరాటాలు నిర్వహించాలని నేడు సామ్రాజ్యవాదం మాణిక్య విస్తరణ కోసం పెట్టుబడులకు మరింత లాభాన్ని గడించడం కోసం యుద్ధాలను చేపట్టిందని , యుద్ధ వ్యతిరేక పోరాటాన్ని



కార్మికులు నిర్వహించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో టియుసిఐ రాష్ట్ర అధ్యక్ష,కార్యదర్శులు కే సూర్యం ,ఎస్ఎల్ పద్మ, జాతీయ ఉపాధ్యక్షులు వీ.కృష్ణ, రాష్ట్ర ఉపాధ్యక్షులు ఎం నరేందర్, పిఓడబ్ల్యు జిల్లా ప్రధాన కార్యదర్శి కొత్తపల్లి రేణుక, పిడిఎస్యు రాష్ట్ర ఉపాధ్యక్షులు ఎర్ర అఖిల్ కుమార్, సీపీఐ(ఎం.ఎల్) మాస్ లైన్ పార్టీ జిల్లా నాయకులు పేర్ల నాగయ్య, సూర్యాపేట జిల్లా అధ్యక్ష కార్యదర్శులు గొడ్డలి నరసయ్య పాల్గొన్నారు.

# రాబరీ కేసులో 4 గురు నిందితుల అరెస్టు, రూ.13.35 లక్షల విలువైన సొత్తు స్వాధీనం.

**- రాబరీ కేసు చేదించిన సూర్యాపేట జిల్లా సిసిఎస్, ఆత్మకూరు పోలీస్.**

**- నలుగురు నిందితుల అరెస్ట్.**

**- నిందితులపై తొమ్మిది కేసులు గుర్తింపు.**

**- ఆత్మకూరు పోలీస్ స్టేషన్ పరిధి రాబరీ కేసులో అరెస్ట్.**

**జిల్లా ఎస్పీ నరసింహ ఐపీఎస్**

సూర్యాపేట బ్యూరో మార్చి 14 (వార్త నిర్భయం)


... కేసు వివరాలు అరెస్టు వివరాలను జిల్లా పోలీస్ కార్యాలయం నందు నిర్వహించిన మీడియా సమావేశంలో వెల్లడించిన జిల్లా ఎస్పీ నరసింహ ఐపీఎస్ ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ నిందితులు కంచుకొమ్ముల సంతోష్, కంచుకొమ్ముల గణేష్, షేక్ నశ్రీన్, కంచుకొమ్ముల సాయికిరణ్ ఒక ముఠాగా ఏర్పడి ఆటోలను దొంగలించి దొంగరించిన ఆటోలో ప్రయాణం చేస్తూ ఒంటరిగా ప్రయాణిస్తున్న వృద్ధ మహిళలను లక్ష్యంగా చేసుకుని వృద్ధ మహిళ ను బెదిరించి ఆభరణాలు దొంగలించడం, దొంగలించిన ఆటోలోనే తిరుగుతూ రాత్రివేళ తాళాలు వేసిన ఇండ్లలో దొంగతనం చేయడం వీరి పద్ధతి అని తెలిపారు. సూర్యాపేట కోదాడ ప్రాంతాలకు చెందిన వీరు ముఠాగా ఏర్పడి ఈనెల 6 తేదీన ఆత్మకూర్ ఎస్ మండల పరిధిలోని కోటి నాయక్ తండ శివారులో ఒక వృద్ధురాలిని ఆటోలో ఎక్కించుకుని కొంత దూరము తీసుకువెళ్లి వృద్ధురాలని చంపుతామని బెదిరించి ఆమె నోరు మూసి ఆమె మెడలో ఉన్న వెండి గొలుసు దొంగలించుకొని వెళ్ళినారు దీనిపై సంబంధిత వారు 10వ తారీఖున ఆత్మకూరు పోలీస్ స్టేషన్ నందు ఫిర్యాదు ఇవ్వగా రాబరీ దొంగతనం కేసు నమోదు చేయడం జరిగింది. ఈ కేసు దర్యాప్తులో భాగంగా జిల్లా సిసిఎస్ పోలీసులు ఆత్మకూరు పోలీసులు నేరానికి



పాల్పడ్డ వారిని టెక్నాలజీ ద్వారా గుర్తించి కదలికలను గమనిస్తూ ఈరోజు ఉదయం 6 గంటల సమయంలో ఆత్మకూరు మండల పరిధిలోని ఎనుబాముల గ్రామ స్టేజీ వద్ద సిసిఎస్ ఇన్స్పెక్టర్, ఆత్మకూరు ఎస్సై ఆధ్వర్యంలో పోలీసు సిబ్బంది తనిఖీలు నిర్వహిస్తుండగా నలుగురు అనుమానిత వ్యక్తులు ఒక టీఎస్ 29 టీ 1190 ఆటోలో నిమ్మికల్ వైపు వెళుతున్నారు. వీరిని ఆపి తనిఖీ చేసి అదుపులోకి తీసుకోవడం జరిగింది. కోదాడ రాజీవ్ నగర్ కు చెందిన కంచుకొమ్ముల సంతోష్ ఏ1, కంచుకొమ్ముల గణేష్ ఏ2, కంచుకొమ్ముల సాయికిరణ్ ఏ4, సూర్యాపేటకు చెందిన షేక్ నశ్రీన్ ఏ3 ఉగా గుర్తించడం జరిగింది. వీరిని విచారించగా గతములో మునగాల, సూర్యాపేట టౌన్, కోదాడ టౌన్, తిప్పర్తి, పిడుగురాళ్ల, మేళ్లచెరువు, ఫిల్మ్ నగర్, పంజాగుట్ట పోలీస్ స్టేషన్ ల పరిధిలో బంగారము ఆభరణములు, వెండి అభరణములు, వెండి వస్తువులు, ఆటోలు, మోటార్ సైకిల్, సెల్ ఫోన్ దొంగతనము చేసినాము అని అంగీకరించగా వారిని అదుపులోకి తీసుకొని వారి నుండి 3 లక్షల విలువైన 18 గ్రాముల బంగారం, 5 లక్షల విలువైన 1.5 కేజీల వెండి మరియు 4 లక్షల విలువైన 3 ఆటొలు, 50 విలువైన ట్యాబ్, ల్యాప్ టాప్, 1 బైకు, 1 టీవి, 2 సెల్ ఫోన్లు సీజ్ చేయడము జరిగినది.

**స్వాధీనం వివరాలు.**

రూ.3 లక్షల విలువైన 18 గ్రాముల బంగారం, రూ.5 లక్షల విలువైన 1.5 కేజీల వెండి, రూ.4 లక్షల విలువైన 3 ఆటొలు, రూ.50 విలువైన ట్యాబ్, ల్యాప్ టాప్ రూ.30 వేల విలువైన1 బైకు, రూ.25 వేల విలువైన 1 టీవి, రూ.30



విలువైన 3 సెల్ ఫోన్స్.

**నిందితుల మధ్య పరిచయం :**

ఏ1 కంచుకొమ్ముల సంతోష్, ఏ4 కంచుకొమ్ముల సాయి కిరణ్ లు స్వంత అన్నదమ్ములు, ఏ2 కంచుకొమ్ముల గణేష్ ఏ1, ఏ4 ల బాబాయి కొడుకు, ఏ3 షేక్ నస్రీన్ ఏ1 కంచుకొమ్ముల సంతోష్ యొక్క బార్య. ఇట్టి కేసులో ఏ3 షేక్ నస్రీన్ యొక్క తమ్ముడు ఏ5 బాల నేరస్థుడు ఉన్నాడు.

**నిందితుల గత నేర చరిత్ర :**

ఏ1 కంచుకొమ్ముల సంతోష్ పై

కోదాడ టౌన్, కోదాడ రూరల్, వేములపల్లి నిడమానూరు, ఖమ్మం త్రీ టౌన్ పోలీస్ స్టేషన్ ల పరిధిలో 9 కేసులు ఉన్నట్లు గుర్తించినాము. ఏ2. కంచుకొమ్ముల గణేష్ పై కోదాడ టౌన్ లో 2 కేసులు మరియు నిడమనూర్ పోలీస్ స్టేషన్ లో 1 కేసు ఉన్నట్లు గుర్తించినాము. ఏ4 కంచుకొమ్ముల సాయి కిరణ్ పై కోదాడ టౌన్ పోలీస్ స్టేషన్ లో రెండు కేసులు ఉన్నట్లు గుర్తించినాముఈ కేసు చేదనలో బాగా పనిచేసిన సిసిఎస్ ఇన్స్పెక్టర్ శివకుమార్, సూర్యాపేట రూరల్ ఇన్స్పెక్టర్ రాజ శేఖర్, ఆత్మకూరు ఎస్సై శ్రీకాంత్, సిసిఎస్ ఎస్ఐ హరికృష్ణ, టెక్నికల్ టీం అర్ఎస్ఐ రాజశేఖర్ సిసిఎస్ పోలీస్ సిబ్బంది ఆత్మకూరు పోలీస్ సిబ్బందిని ఎస్పీ అభినందించారు. ఈ కార్యక్రమంలో సిసిఎస్ ఇన్స్పెక్టర్ శివకుమార్, సూర్యాపేట రూరల్ సర్కిల్ ఇన్స్పెక్టర్ రాజశేఖర్, ఎస్సైలు శ్రీకాంత్, హరి కృష్ణ, అర్ఎస్ఐ రాజశేఖర్, సిసిఎస్ పోలీస్ సిబ్బంది ఉన్నారు.

# రహదారి ఆక్రమణలు తొలగించండి

**- పాడి రైతులకు తీవ్ర ఇబ్బందులు**

**- చైర్మన్, కమిషనర్‌కు కురుమ సంఘం వినతి**

సంగారెడ్డి జిల్లా మార్చ్14 వార్త నిర్భయం

తాత ముత్తాతల కాలం నుంచి పశువులను మేపుకు తీసుకెళ్లేందుకు ఉపయోగిస్తున్న రహదారిని అక్రమంగా ఆక్రమించి మూసివేసిన ఘటనపై చర్యలు తీసుకోవాలని కురుమ సంఘం సభ్యులు కోరారు. ఈ మేరకు శనివారం గుమ్మడిదల మున్సిపల్ చైర్మన్ చిన్నపాపని కుమార్ గౌడ్, మున్సిపల్ కమిషనర్ దశరథకు వినతి పత్రం అందజేశారు. గుమ్మడిదల మున్సిపాలిటీ పరిధిలోని సర్వే నంబర్లు 678, 679, 680, 681, 682, 683, 684, 694, 695, 696, 697, 698, 699లలో ఉన్న భూమిని కొంతమంది వ్యక్తులు అక్రమంగా ఆక్రమించినట్లు కురుమ సంఘం సభ్యులు ఆరోపించారు. ఈ భూమిని ఆక్రమించడంతో పాటు గ్రామ ప్రజలు, పాడి రైతులు ఉపయోగించే రహదారిని కంచె వేసి మూసివేసినట్లు తెలిపారు. దీనివల్ల గ్రామ ప్రజల రాకపోకలకు ఇబ్బందులు కలుగుతున్నాయని పేర్కొన్నారు. ముఖ్యంగా పాడి రైతులు తమ పశువులను మేతకు తీసుకెళ్లడంలో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నట్లు తెలిపారు. అలాగే ఈ భూమి వెనుక భాగంలో ఉన్న రైతులు తమ వ్యవసాయ భూములకు వెళ్లేందుకు సరైన దారి లేక ఇబ్బందులు పడుతున్న పరిస్థితి ఉందని వెల్లడించారు. ఈ భూమి ప్రస్తుతం కోట్ల రూపాయల విలువ చేసే ఆస్తిగా ఉండటంతో ఇటువంటి అక్రమ ఆక్రమణలు కొనసాగితే ప్రజలకు, ప్రభుత్వ భూమికి నష్టం



కలిగే అవకాశం ఉందని కురుమ సంఘం సభ్యులు తెలిపారు. ప్రభుత్వం అధికారులు తక్షణమే స్పందించి ఆక్రమణలను తొలగించాలని డిమాండ్ చేశారు. లేకపోతే రైతుల ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమాలకు సిద్ధమవుతామని హెచ్చరించారు. కురుమ సంఘం వార్డు కౌన్సిలర్ కత్తుల రమేష్, అధ్యక్షుడు సప్పటి భాస్కర్, సంఘం నాయకులు కల్పగురి మల్లేష్, సంఘం మల్లేష్, పాదాల ప్రసాద్, మాద నర్సింలు, కొత్త సుధాకర్, మాద యాదగిరి, నాయకులు పొన్నాల శ్రీనివాస్ రెడ్డి, దాసరి ఆంజనేయులు యాదవ్, రైతు సంఘం నాయకులు నందకిషోర్ తదితరులు పాల్గొన్నారు.

## మీలా మహదేవ్ ను మర్యాద పూర్వకంగా కలిసిన బెలిదే శ్రీనివాసులు

## పట్టణ ఆర్యవైశ్య మహాసభ అధ్యక్షులుగా పోటీ చేస్తున్నా

## ఆర్య వైశ్యుల అభివృద్ధికి కృషి చేస్తా



సూర్యాపేట బ్యూరో మార్చి 14 (వార్త నిర్భయం)


సూర్యాపేట ఆర్యవైశ్యుల అభివృద్ధి కి నా వంతుగా కృషి చేస్తానని యువ వ్యాపారవేత్త బెలిదే శ్రీనివాసులు తెలిపారు. శనివారం సూర్యాపేట జిల్లా కేంద్రంలోని జమ్మిగడ్డ లో గల సుధాకర్ పివిసి కార్యాలయంలో సుధాకర్ పివిసి ఎండి, సుధా బ్యాంకు చైర్మన్ మీలా మహదేవ్ ని మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ త్వరలో జరగబోయే సూర్యాపేట పట్టణ ఆర్యవైశ్య మహాసభకు ఎన్నికలు జరుగుతున్న నేపథ్యంలో పట్టణ అధ్యక్షుడిగా పోటీ చేయనున్నట్లు తెలిపారు. మద్దతు తెలుపవలసిందిగా మర్యాదపూర్వకంగా కలవడం జరిగిందని అన్నారు. వీరి వెంట సూర్యాపేట మార్కెట్ కమిటీ డైరెక్టర్ ఉప్పల సత్యనారాయణ సుధా బ్యాంకు వైస్ చైర్మన్ కక్కిరేణి చంద్రశేఖర్ బిక్కుమల్ల కృష్ణ చంద్ర మోహన్ ఉప్పల శ్రవణ్ వంగవీటి రమేష్ మనసాని నాగేశ్వరరావు గుండా వెంకన్న బొల్లం సురేష్, శ్రీకాకుళపు రాఘవేందర్ తదితరులు పాల్గొన్నారు


## గృహ కార్మికుల కోసం ప్రత్యేక చట్టం తీసుకురావాలి




సూర్యాపేట బ్యూరో మార్చి 14 (వార్త నిర్భయం)గృహ కార్మికుల కోసం తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక చట్టం తీసుకు రావాలి అని గృహ కార్మికుల యూనియన్ తెలంగాణ స్టేట్ కోఆర్డినేటర్ కాస అనసూర్య ప్రభుత్వని డిమాండ్ చేశారు. శనివారం సూర్యాపేట జిల్లా కేంద్రంలోని నెంబర్ 2 స్కూలు వద్ద పార్కులో అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా విలేకర్ల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో 11 లక్షల మంది గృహ కార్మికులు, సూర్యాపేటలో 2000 పైగా గృహ కార్మికులు ఉన్నారని అన్నారు. వారికి సరైన జీతం లేక తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని అన్నారు. గృహ కార్మిక మహిళలకు సామాజిక భద్రత కూడా లేదు అని అన్నారు. గృహ కార్మికులకు సరైన గుర్తింపు, గౌరవం కావాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. అనంతరం గృహ కార్మికులు అందరూ కలిసి ర్యాలీగా వెళ్లి సీఎం రేవంత్ రెడ్డికి పోస్టు కార్డ్స్ ను పంపించారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షురాలు నీలిమ, ఉపాధ్యక్షురాలు పాల్వాయి సుహాసిని, సెక్రటరీ నిమ్మల దివ్య, జాయింట్ సెక్రెటరీ ఎన్ లక్ష్మి, కోశాధికారి ఎన్ భావన, గృహ కార్మిక సభ్యులు నిర్మల, జానకి, అరుణ, ఉప్పమ్మ, ప్రసన్న, ప్రమీల, రాములమ్మ తదితరులు పాల్గొన్నారు,

## శ్రీ కురుమూర్తి స్వామి దేవస్థానం ఆవరణంలో అమావాస్య రోజు అన్నదానం: ఈవో మదినెశ్వర్ రెడ్డి.





చిన్న చింతకుంట మార్చి 14 ( వార్త నిర్భయం); తెలంగాణ ప్రజల ఆరాధ్య దైవం చిన్నచింతకుంట మండల పరిధిలోని అమ్మాపూర్ గ్రామ సమీపంలో సప్తగిరులపై వెలిసిన శ్రీ కురుమూర్తి స్వామి 19/మార్చి/2026 గురువారం రోజున అమావాస్య రోజు అన్నదాన కార్యక్ర మం నిర్వహిస్తున్నట్లు ఆలయ అర్చకులు ఈఓ మదనేశ్వర్ రెడ్డి తెలిపినారు. స్వామి దర్శనానికి వచ్చిన ప్రతి ఒక్క భక్తుడుఉచితఅన్నదాన కార్యక్రమంలో పాల్గొనాలని కోరారు.

## నల్లగొండ మహబూబ్నగర్ జిల్లాల రైతుల మధ్య వివాదం రేపుతున్న రిటైర్డ్ ఈ ఎన్ సి నివేదిక

ఏదుల మండలం మార్చి 14( వార్త నిర్భయం )

ఏదుల రిజర్వాయర్ ఎత్తును 436 మీటర్లు నుండి 440 మీటర్లు పెంచుతూ ఉత్తర్వులు జారీ చేసిన రిటైర్డ్ ఈ ఎన్ సి దీంతో సీమాంధ్ర ప్రజలకు లబ్ధి చేకూరుతుందని నలగొండ దేవరకొండ రైతులకు అన్యాయం జరుగుతుందని అసహనం వ్యక్తం చేస్తున్న రైతు సంఘం ఏదుల రిజర్వాయర్ ఎత్తు పెంచితే డిండి ఆయకట్టు రైతులకు తీవ్రంగా అన్యాయం జరుగుతుందని 1/2 టీఎంసీ నీరు వచ్చే దగ్గర కనీసం 600 క్యూసెక్కులు కూడా రావని తెలిసిన కాంగ్రెస్ ఎమ్మెల్యే బాల నాయక్ రిటైర్డ్ ఈ ఎన్ సి ఇచ్చిన నివేదికను మార్చి 436 మీటర్లు ఎత్తులోనేఏదుల రిజర్వాయర్ కొనసాగించాలని లేకపోతే పెద్ద ఎత్తున పోరాటాలకు సిద్ధమవుతామని డిమాండ్ చేస్తున్న డిండి ఆయకట్టు రైతులు యొక్క ఆవేదన

## సారా పై జూపల్లి వ్యాఖ్యలను తీవ్రంగా ఖండిస్తున్నాం మాజీ జెడ్పీ వైస్ చైర్మన్ కొడగల్ యాదయ్య



జడ్చర్ల మార్చి 14 వార్త నిర్భయం

స్థానిక ఎమ్మెల్యే అనిరుద్ రెడ్డి ఇప్పప్పు సారా తెలంగాణ రాష్ట్రంలో తీసుకురావాలని ప్రతిపాదనను ప్రభుత్వం పరిశీలిస్తుందని ఇప్పపువ్వు సారాపై అసెంబ్లీలో చర్చించి తగిన నిర్ణయం తీసుకుంటామని రాష్ట్ర ఎక్సైజ్ ప్రొహిబిషన్ శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు శుక్రవారం జడ్చర్ల మున్సిపల్ కార్యాలయం ప్రారంభోత్సవ కార్యక్రమంలో వెల్లడించారు. ఈ నేపథ్యంలో జడ్చర్ల మాజీ జడ్పీ వైస్ చైర్మన్ కోడుగల్ యాదయ్య మంత్రి జూపల్లి కృష్ణారావు వ్యాఖ్యలను తీవ్రంగా ఖండిస్తున్నాం అని ఒక ప్రకటనలో తెలిపారు. గిరిజనులను అభివృద్ధి పరుస్తామని ప్రభుత్వానికి ఆదాయం వస్తుంది అని జూపల్లి వ్యాఖ్యానించడం సరికాదని మాజీ జెడ్పీ వైస్ చైర్మన్ కొడుగల్ యాదవ్ పేర్కొన్నారు. రాష్ట్రంలో సారా మళ్ళీ మొదలైతే దళిత గిరిజనుల పిల్లలు విద్యకు దూరమవుతారని ఆవేదన వ్యక్తం చేశారు. సారా తాగి విడిపోయిన కుటుంబాలు ఎన్నో ఉన్నాయని భార్యాభర్తలను పోగొట్టుకున్నారని ఆయన పేర్కొన్నారు. ప్రభుత్వం సారా పై తీసుకుని నిర్ణయాన్ని వెంటనే వెనక్కి తీసుకోవాలని ఆయన కోరారు. 20 సంవత్సరాల నుండి రాష్ట్రంలో సారా లేక చల్లగా ఉందని మళ్ళీ భయంకరమైన పరిస్థితులు రాష్ట్రంలో ఏర్పడతాయని మాజీ జడ్పీ వైస్ చైర్మన్ కోడ్గల్ యాదయ్య అన్నారు. వెంటనే ప్రభుత్వం స్పందించి సారాపై నిర్ణయాన్ని వెనక్కు తీసుకుంటున్నట్టు వెల్లడించాలని ఆయన కోరారు.

## పదవ తరగతి మొదటి పరీక్ష ప్రశాంతం.





చిన్నంబావి మార్చ్ 14 వార్త నిర్భయం. చిన్నంబావి మండల పరిధిలోని పదవతరగతి పరీక్ష కేంద్రాన్ని ఏర్పాటు చేశారు. పదో తరగతి మొదటి పరీక్ష పేపర్ ప్రశాంతంగా ముగిసింది. పరీక్ష కేంద్రానికి హాజరైన విద్యార్థులు మొత్తం 218 కి 218మంది హాజరయ్యారనీ చిన్నంబావి యం ఈ ఓ రాజేందర్ రావు తెలిపారు. పరీక్షల నిర్వహణ కోసం 11 మంది ఎన్విలేటర్లు సూపర్డెంట్ ఒకరిని నియమించారు. అదేవిధంగా ఎస్ పీ ఆదేశానుసారం 144 సెక్షన్ ను అమలో ఉందని పాలిష్ బందోబస్తు ను నియమించారు. అదేవిధంగా సెంటర్ దగర స్టూడెంట్స్ ను మాల్ ప్రాక్టీసు నడవకుండా స్టిట్ గా చెకింగ్ చేశారు.